

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 23, జూన్ 2025 | 16 పేజీలు



నడిగూడెం (సూర్యాపేట) ప్రభాతవార్త : గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానా వస్థలు పడ్డారు.

2 లో..




# ప్రారంభమైన పరిశీలన

మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు.

## ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు.. మండల స్థాయిలో విభజన ఆగస్టు 15 నాటికి సమస్యల పరిష్కారం



### ప్రతి పేదోడికి ఇల్లు కట్టివ్వాలన్నదే ఇందిరమ్మ

# ప్రభుత్వ లక్ష్యం



- నిబంధనలు సడలించైనా రాష్ట్రంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- భూభారతి ద్వారా ప్రక్షాళన చేసి భూమిపై భూ యజమానికి హక్కుల కల్పిస్తాం
- మాజీ ప్రధాని ఇందిరా గరీబీ హఠావో పిలుపు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది
- ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టలేదు
- ఎస్ఎల్ బి సి లో కమీషన్‌లు రావని పదేండ్లలో పైసా పనులు చేపట్టలేదు
- లక్ష కోట్ల కమీషన్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు మొదలు పెట్టినరు
- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేదవాడి స్వంత ఇంటి కలను బిఆర్ఎస్ ప్రభుత్వం కలగానే మిగిల్చిందని గృహనిర్మాణ, రెవెన్యూ, రాష్ట్ర సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యి, లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.

నకిరేకల్ జూన్ 22, ప్రభాతవార్త

# ప్రతి పేదోదికి ఇల్లు కట్టివ్వాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

నిబంధనలు సడలించైనా రాష్ట్రంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

రానున్న మూడున్నర ఏళ్లలో **20** లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు

భూభారతి ద్వారా ప్రక్షాళన చేసి భూమిపై భూ యజమానికి హక్కుల కల్పిస్తాం

మాజీ ప్రధాని ఇందిరా గరీబీ హఠావో పిలుపు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టలేదు

ఎస్ఎల్ బి సి లో కమీషన్‌లు రావని పదేండ్లలో పైసా పనులు చేపట్టలేదు

లక్ష కోట్ల కమీషన్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు మొదలు పెట్టినరు

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**నకిరేకల్, జూన్ 22 , ప్రభాతవార్త :**

పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేదవాడి స్వంత ఇంటి కలను బిఆర్ఎస్ ప్రభుత్వం కలగానే మిగిల్చిందని గృహనిర్మాణ, రెవెన్యూ, రాష్ట్ర సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యి, లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు . ఈ సంధర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షత న నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ ని నెరవేరుస్తుందని అందులో బాగంగా రానున్న మూడున్నర ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. అవసరమైతే నిబంధనలు సడలించైనా రాష్ట్రంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటానికి తాము సిద్దంగా ఉన్నట్లు మంత్రి వివరించారు . మొదటి విడత లో రాష్ట్రంలో ని ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున 4 లక్షల ఇళ్ళుకేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందుకు 22500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినట్లు ఆయన చెప్పారు. ఇంటి నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్దిదారుడికి రూ 5 లక్షలు 4 దఫాలుగా ఇంటి నిర్మాణ స్టేజిని బట్టి మద్య దళార్లు లేకుండా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు . ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేసినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా ... ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ..ఇస్తున్నట్లే టివి లలో ,పేపర్లలో ప్రకటనలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టిందని ఆరోపించారు. కానీ పదేళ్ళ బిఆర్ఎస్ పాలంలో 93 వేల ఇల్లు మొదలుపెట్టి 66 వేల ఇండ్లు మాత్రమే నిర్మాణం పూర్తిచేసుందని చెప్పారు. మిగిలిన 30 వేలు ఇండ్లు మొండి గోడల తో ఉన్నాయని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు గానే ఈ పథకం అమలు చేయాలని దృఢ సంకల్పంతో సి యం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే పేదల ప్రభుత్వమని అలాంటి ప్రభుత్వంలో పేదోడికి ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో చేపట్టిన అసంపూర్తి ఇళ్లకు లబ్దిదారులను ఎంపిక చేసి ఆ వివరాలను ఆన్ లైన్ చేయాలని అన్నీ జిల్లాల కలెక్టర్ లకు సూచించారు. వివరాలు అందగానే బడ్జెట్ విడుదల చేసి ఆ ఇళ్లను కూడా పేదలకు అందించనున్నట్లు ప్రకటించారు. అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు . దరణీ ద్వారా రైతులు పడుతున్న కష్టాలను తొలగించటానికి భూభారతి తీసుకువచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ఇప్పటివరకు 8 లక్షల,60,000 దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి ఆన్ లైన్ లో నమోదు చేసి న్యాయమైన వాటిని పరిష్కరించి రైతుల సమస్యలనుంచి విముక్తి చేయాలని లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పిజి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పరిమితిని 10 లక్షల కు పెంచి ఉచిత కార్పొరేట్ వైద్యం అనడిస్తున్నట్లు చెప్పారు. అదికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోనే 60000 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు , ఉగాది నుండి సన్నబి యాన్ని పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎకరాకు రూ 12 వేలు రైతు భరోసా అందిస్తున్నట్లు ,తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసినట్లు మంత్రి పొంగులేటి చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . రామన్న పేట్, నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు కొత్త బిల్డింగులు కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అడగగానే వారం రోజుల్లో మంజూ రు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు . ఈ సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి , నేతి విద్యాసాగర్ ,చామల కిరణ్ కుమార్ రెడ్డి , బీర్ల ఐలయ్య ,శంకర్ నాయక్ , బత్తుల లక్ష్మా రెడ్డి , కుంభం అనిల్ కుమార్ , మందు ల సామెల్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాటి , భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, ,తదితరులు పాల్గొన్నారు.




# ప్రారంభమైన పరిశీలన

**నడిగూడెం,(సూర్యాపేట) ప్రభాతవార్త :** గత ప్రభుత్వము 2020 సంవత్సరంలో భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి అమలు చేసింది. ఎక్కడ చూసినా సమస్యలు పుట్టుకొచ్చాయి. భూ సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో మంది రైతులు నానావస్థలు పడ్డారు. మండల స్థాయిలో తాసిల్దారు కార్యాలయం నుండి ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి ఆ తర్వాత హైదరాబాద్ రెవెన్యూ కార్యాలయానికి రైతులు చెప్పులు అరిగేలా తిరిగారు. అయినప్పటికీ భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సంవత్సరాల తరబడి వేచి చూశారు. పట్టా భూములు సీలింగ్ భూములుగా ధరణి పోర్టల్ లో చూపించడం కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ధరణి పోర్టర్ను బంగాళాఖాతంలో పడేసి భూభారత చట్టాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ ప్రకారం ధరణి పోర్టల్ ను రద్దుచేసి ఈ సంవత్సరం ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించారు. ముందుగా రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా భూభారతి పోర్టల్ అమలకు శ్రీకారం చుట్టారు. జూన్ 3 నుంచి 20 వరకు అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి వచ్చిన దరఖాస్తులన్నీ వెంటనే ఆన్లైన్లో నమోదు చేశారు. కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిష్కారం పై అధికారులు దృష్టి సారించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారతి దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. 15 ఆగస్టు నాటికి రైతుల సమస్యలన్నీ పరిష్కరించే దిశగా అధికారులు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు. మండల స్థాయిలో కేటగిరీల వారీగా విభజన చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో ఆగస్టు 15 నాటికి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రణాళిక బద్దంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1,01,605 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లాలో 23 మండలాలు, నల్లగొండ జిల్లాలో 31 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 44,741 దరఖాస్తులు, నల్గొండ జిల్లాలో 42,534 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 14,330 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1136 గ్రామాలలో భారతి రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. 15 రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఎక్కువగా సర్వే నెంబర్ల మిస్సింగ్, అసైన్డ్ భూములు సమస్య, పెండింగ్ ముటేషన్, ఫౌతి సమస్యల దరఖాస్తులు అధికంగా వచ్చాయి. భూభారతిలో ఆప్షన్స్ సిద్ధం చేసి ఉంచారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగానే సమస్యలు పరిష్కారము కానున్నాయి. అయితే సాదా బైనామాలకు సంబంధించి అంశము హైకోర్టులో పెండింగ్లో ఉంది. దీంతో సాదా బైనామాల సమస్యను పక్కకు పెట్టి మిగిలిన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నా రు. సాదా బైనమాలలో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారము చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. సూర్యాపేట జిల్లాలో వచ్చిన 44,741 దరఖాస్తులలో మిస్సింగ్ సర్వే నెంబర్లకు సంబంధించి 9,032 దరఖాస్తులు, 27,430 ఇతర దరఖాస్తులు వచ్చాయి. ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాలలో అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మిగిలిన దరఖాస్తులను రైతుల వద్ద ఉన్న భూమి డాక్యు మెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్కరించనున్నారు. చిన్న చిన్న సమస్యల ను మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో పరిష్కరించి ఆ తర్వాత ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఆర్డీవో స్థాయిలో ముటేషన్ ఫౌతి లను పరిష్కరి స్తారు. అంతకంటే పెద్ద సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ల స్థాయిలో పరిశీలి స్తారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే హైదరాబాద్ సిసిఎల్ కు పంప ుతారు. మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రికార్డులను పరిశీలిస్తారు. అందుకు అనుగుణంగా సమస్యలు పరిష్కరిస్తారు. రెవెన్యూ బృందాలు గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తారు. సాదా బైనామాలకు సంబంధించి సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. సంవత్సరాల తరబడి భూ సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభారతితో తెరపడ నుంది. భూభారత సదస్సులు ఈనెల 20న ముగిసినట్లు దరఖాస్తుల పరిశీలన ఈనెల 21న ప్రారంభమైనట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నెల 20 వరకు 32 జిల్లాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతుల కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారత్ చట్టాన్ని తెచ్చామని మంత్రి పేర్కొన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారము చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన సదస్సుల్లో 8. 58 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 561 మండలాల్లో 10,23 9 రెవెన్యూ సదస్సు లు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చిన ట్లు మంత్రి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేశా రు. మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటికి భూ సమస్యలన్నీ పరిష్కరించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# స్కూటిని ఢీకొట్టిన లారీ..ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ, జూన్ 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని కోదాడ-జడ్చర్ల హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటిని వెనుక నుండిలారీ ఢీకొట్టడంతో గంధం అరుణ్(25) అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు రామకృష్ణకుతీవ్ర గాయాలయ్యాయి. వన్‌టౌన్ సిఐ మోతీరామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యంపహాడ్ గ్రామానికి చెందిన గంధం స్మాలన్ వృతిరీత్యా ఉపాధ్యాయుడు గత కొన్నేళ్లుగామిర్యాలగూడ పట్టణంలోనే నివాసముంటున్నాడు. అతని చిన్న కుమారుడు గంధం అరుణ్ ఇటీవల డిగ్రీ పూర్తిచేసి గ్రూఫ్‌కు



ప్రిపేర్ అవుతున్నాడు. కాగా మిత్రడైన ఆటో డ్రైవర్ రామకృష్ణతో కలిసి ఆదివారం స్కూటిపై కోదాడ-జడ్చర్లహైవేపై హాలియా వైపు వెళ్తుండగా ధాన్యం లోడుతో అదే దిశలో వెళ్తున్న లారీ స్కూటిని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటి నడుపుతున్న అరుణ్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మరో యువకుడు రామకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మోతిరామ్ తెలిపారు. కాగా చేతికి

అంది వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉపాధ్యాయ దంపతులతో పాటు బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ దృశ్యం చూపరులను కంటతడి పెట్టించింది.

# బాల్య మధుర స్మృతులు.. పదహారేళ్లకు గుర్తుచేసుకొని

చిట్యాల రూరల్, జూన్ 22 ప్రభాతవార్త

:వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తి అయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. వీరంతా సుమారు పదహారేళ్ల క్రితం చిట్యాల మండల కేంద్రంలోని లొయోల ఉన్నత పాఠశాలలో 2008 09 విద్యా సంవత్సరంలో కలిసి చదువుకుని విడిపోయిన స్నేహితులు ఆదివారం నార్కట్‌పల్లిలోని వివేరా హోటల్‌లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. పదహారేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ అలనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి ఉన్నతికి



కారణమైన గురువులను శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని ఎవరెవరు ఏయే రంగాల్లో స్థిరపడ్డారో, కుటుంబాల యోగ క్షేమాలు పరస్పరం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత చిరునామాలు ఇచ్చిపుచ్చుకుని, సెల్ఫీలు తీయడంతో పాటు ఆటపాటలతో సందడిగా గడిపారు. భవిష్యత్తులో తరచుగా కలుసుకోవాలని ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజు, ఉపాధ్యాయులు రాజు, అశోక్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త

:ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ అన్నారు. చిట్యాల మండల పరిధిలోని గ్రామాలకు చెందిన పలువురికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఆదివారం నకిరేకల్ లో జరిగిన సమావేశం అనంతరం లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదోడికి సొంతింటిని నిర్మించి ఇచ్చి సొంతింటి కల



నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేసిందని అన్నారు. ఇవే కాక ఎన్నో ప్రజారంజక పథకాలతో పేదలకు సాయం అయితుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సమైక్య నూతన అధ్యక్షురాలిగా మాధవి

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా మహిళా సమైక్య ఎన్నికల్లో నూతన అధ్యక్షురాలిగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఆవుల మాధవిసుందర్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో చిట్యాల మండల సమైక్య అధ్యక్షురాలిగా ఎన్నికైన మాధవి శుక్రవారం నల్లగొండలో జరిగిన ఎన్నికల్లో జిల్లా సమైక్య అధ్యక్షురాలిగా, నకిరేకల్ కు చెందిన మునుగోటి సరిత ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు. దీంతో వారు ఎమ్మెల్యే వేముల వీరేశంను నకిరేకల్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఎమ్మెల్యే వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించి మాట్లాడారు. తొలిసారి నకిరేకల్ నియోజకవర్గానికి మహిళా సమైక్య అధ్యక్షురాలిగా నియామకం జరగడం ఎంతో గౌరవకరంగా ఉందని పేర్కొన్నారు. నూతన పదవిలో మరింత నిబద్ధతతో పని చేసి, మహిళా సంఘాలకు సేవ చేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షురాలు ఆవుల మాధవి మాట్లాడుతూ ఈ పదవిని నేను నాకు ఇచ్చిన ఒక పెద్ద బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల మహిళా సంఘాలతో సమన్వయం పెంపొందించి, సమైక్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. మహిళల చైతన్యం, శిక్షణ, స్వయం



సహాయక బృందాల బలోపేతం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తానని చెప్పారు. అనంతరం వారు తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ రెడ్డి, ఏపీఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త

:ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. చిట్యాల పిఎస్ఐ అమ్రీన్ నసిహా తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం పచ్చలబోడు తండాకు చెందిన గుగులోతు మనెందర్ అనే వ్యక్తి మండలంలోని చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో స్కూటీపై తిరుగుతూ రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, పెద్దపెద్ద బస్తాల్లో నింపి, ఖాళీ స్థలంలో డంప్ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు చిట్యాల పోలీసు స్టేషన్ సిబ్బందితో కలిసి చిన్నకాపర్తి గ్రామంలోని ఖాళీ స్థలంలో తనిఖీ నిర్వహించి, సుమారు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చిరగోని నరసింహ ఇటీవల మృతిచెందగా ఆగ్రామంలోని మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ హాజరై నరసింహ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య యాదవ్, పాల సంఘం డైరెక్టర్ మేడబోయిన అంజయ్య, యాదవ సంఘం డైరెక్టర్ చిరగోని మల్లేష్, చిరగోని లింగయ్య, చిరగోని జంగయ్య, చిరగోని యాదయ్య, చిరగోని భిక్షమయ్య, చిరగోని నరసింహ, చిరగోని చంద్రయ్య, చిరగోని నరసింహ, గోలి సురేష్ , గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రునాయక్‌ను కలిసిన అరూరి

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఇటీవల నియమితులైన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌ను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు అరూరి శ్రీశైలం ప్రజాపతి శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రజాపతి డిప్యూటీ స్పీకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా యోగా దినోత్సవం

చిట్యాల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ సహిత అంబిక జగదీశ్వర ఆలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉప్పరబోయిన స్వామి గ్రామస్తులు, భక్తులతో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన అడ్మిషన్లు

**నడిగూడెం, జూన్ 22, ప్రభాతవార్త:** బడి బాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ప్రవేశాలు సంఖ్య పెరిగింది. ఈనెల 6 నుంచి 19 వరకు గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటి ప్రచారం చేపట్టారు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యమైన విద్యా బోధన తదితరాంశాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరము అడ్మిషన్లు పెరిగినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సంవత్సరము ఇప్పటివరకు 5289 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్స్ తీసుకున్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 950 ఉన్నాయి. ఒకటవ తరగతిలో2,038 మంది చేరారు. ప్రైవేటు పాఠశాల నుండి 1410 మంది విద్యార్థులు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. రెండవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1841 మంది వచ్చి చేరారు. జిల్లాలో 182 ఉన్నత, 78 ప్రాథమికోన్నత, 690 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. 18 కేజీబీవీలు 9 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. వీటన్నింటిలో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగింది. 5,289 మంది విద్యార్థులు కొత్తగా జాయిన్ అయ్యారు. కోదాడ మండలంలో అత్యధికంగా 708 మంది విద్యార్థులు మఠంపల్లి మండలంలో అతి తక్కువగా 79 మంది జాయిన్ అయ్యారు. జిల్లాలో గత విద్యా సంవత్సరం విద్యార్థులు లేక 95 ప్రభుత్వ పాఠశాలలో మూతపడ్డాయి. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేరడంతో 12 పాఠశాలలు తిరిగితెరుచుకున్నాయి. చింతలపాలెం మండలంలో 8 ప్రాథమిక పాఠశాలలు మూతపడగ ఈ విద్యా సంవత్సరం రెండు పాఠశాలలు తెరుచుకున్నాయి. జాజిరెడ్డిగూడెం మండలంలో నాలుగు పాఠశాలలు మూతపడగా ఒకటి, మేళ్లచెరువు మండలంలో ఒకటి, నడిగూడెం మండలంలో ఒకటి, పెన్ పహాడ్ మండలంలో రెండు పాఠశాలల తెచ్చుకున్నాయి. తిరుమలగిరి మండలంలో ఒక పాఠశాల తుంగతుర్తి మండలంలో ఒక పాఠశాల తెరుచుకున్నాయి. ఆయా పాఠశాలల్లో 32 మంది విద్యార్థులు చేరారు. జిల్లా లో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యాయని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. సౌకర్యాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నట్లు యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది విద్యార్థుల ప్రవేశాల సంఖ్య ఆశాజనకంగా ఉందన్నారు.

## ప్రయోజనం కల్పించిన పశువుల పాకల నిర్మాణం

**నడిగూడెం, జూన్ 22, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో పశువుల పాకల నిర్మాణం కొనసాగుతుంది. మొదటి విడతగా మండలానికి 52 పశువుల పాకలు మంజూరయ్యాయి. వీటినిర్మాణము రైతులకు ఎంతో ప్రయోజనాన్ని కల్పించాయి. పశువులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ అవస్థలు పడుతుండడంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల పాకల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో యుద్ధ ప్రాతిపదికపై నిర్మించారు. ప్రభుత్వము పశువుల పాకల నిర్మాణం కొలతల ప్రకారం 60 వేల రూపాయల నుంచి 85 వేల రూపాయల వరకు అందజేస్తుంది. మండలంలోని నారాయణపురం, వల్లపురం, ఎకలాస్కాన్ పేట గ్రామాలకు ఒక్కొక్క పశువుల పాక మంజూరు అయింది. బృందావనపురం, రత్నవరం, తెల్లబెల్లి, వేణుగోపాలపురం గ్రామాలకు రెండు చొప్పున పశువుల పాకలు మంజూరయ్యాయి. చాకిరాల గ్రామానికి ఆరు, కాగిత రామచంద్రపురం మూడు, కరివిరా ల 4, కేశవాపురం 9, నడిగూడెం 5, రామాపురం 5, శ్రీరంగాపురం గ్రామానికి 9 మొత్తంగా 52 పశువుల పాకలు



మంజూరయ్యాయి. రైతులు యుద్ధ ప్రాతిపదికపై వీటిని నిర్మించి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. సొంత ఖర్చులతో పశువుల కొట్టాలు నిర్మించినందున వెంటనే బిల్లులు మంజూరు చేయాలని రైతులకు కోరుతున్నారు. త్వరలో రైతుల ఖాతాల్లో పైకం జమ అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## ఎమ్మార్పీఎస్ మాధవరం గ్రామ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**మునగాల జూన్ 22 ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల లోని నూతన గ్రామ శాఖలు మండల శాఖలు నిర్మాణంలోని భాగంగా ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జరిగిన, ఎమ్మార్పీఎస్, నూతన గ్రామ కమిటీ ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ అధ్యక్షులుగా కొత్తపల్లి మల్లయ్య మాదిగ, ఉపాధ్యక్షులు కత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా చిటికెల నాగేంద్రబాబు, కార్యదర్శిగా పోకల వెంకన్న, కోషధికారిగా వల్లపు దాస్ చంటి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి కృష్ణయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్, జిల్లా ప్రధానకార్యదర్శి మునగాల మండల కో ఇన్చార్జి పాతకోట్ల. నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,లు పాల్గొని మాట్లాడుతూ జులై 7న, జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జెండా దిమ్మెలు నిర్మించుకొని ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. పద్మశ్రీ



మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేశాడని ఆయన పోరాట ఉద్యమ ఫలితమే ఈరోజు ఏబిసిడి వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ ఎస్సీలుగా పిలవబడే 59 ఉప కులాలకు వర్తిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో అరుణ్, రాకేష్, రామ్ చరణ్, రాధాకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ పై ప్రజల్లో నేటికీ చెరగని విశ్వాసనీయత.

**కోదాడ, జూన్ 22, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎక్కడున్నా బాగుండాలనే చంద్రబాబు కోరుకుంటారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి ప్రగతిభవన్ లో నాడు రాయలసీమను రతనాల సీమ గా చేసేందుకు గోదావరి నీళ్ల అవసరమని అన్నాడని , నేడు అల్లుడు హరీష్ రావు బనకచర్ల ప్రాజెక్టు పట్ల అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళలాంటివని,




తెలంగాణకు అన్యాయం చేసే పని చంద్రబాబు నాయుడు చేయబోరని అన్నారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో కూడా 15 మంది టిడిపి ఎమ్మెల్యేలను గెలిపించి ప్రజలు ఆదరించారని, ఆంధ్ర తెలంగాణ ప్రాంతీయ విభేదాల వల్ల ఆంధ్ర పార్టీ అని ముద్ర వేయడం వల్ల పార్టీకి నష్టం జరిగిందన్నారు. ప్రాంతీయ విభేదాలు బలహీనపరిచినా, ప్రజల్లో నేటికీ పార్టీ పట్ల విశ్వాసం ఉందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలకు పార్టీ కండువలు కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణమాచారి, గుండ్లపల్లి ఆనంద్, మండవ వెంకటేశ్వర్లు, కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ, భయ్యా నారాయణ, వేమూరి సత్యనారాయణ, కోడె వాసు కీసర నాగయ్య, కొమ్మ గాని వెంకటేశ్వర్లు, కొల్లు నరసయ్య పాల్గొన్నారు.




## కళ్యాణ మండపానికి విరాళం

**నడిగూడెం, జూన్ 22, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ కోదండరామ స్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెం కు చెందిన పల్లపు గోపాల్ రావు, ప్రేమ జ్యోతి దంపతులు 20,116 రూపాయలు విరాళంగా ప్రకటించారు. పల్లపు వెంకటేశ్వర్లు సావిత్రమ్మ జ్ఞాపకార్థము కుమారుడు గోపాల్ రావు దంపతులు విరాళం అందజేశారు. అదేవిధంగా నడిగూడెంకు చెందిన కొండ సురేష్, సతీష్ గుప్తాలు , కుటుంబ సభ్యులు వారి తండ్రి పురుషోత్తం జ్ఞాపకార్థము 50,116 రూపాయలు విరాళంగా ప్రకటించారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, సూర్య ప్రకాష్ రావు, చెన్నూరు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, అప్పారావు, మోహన్ రావు, దయాకర్, బోనగిరి ఉపేందర్, మహేష్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మునగాల జూన్ 22 ప్రభాతవార్త** యువత,ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురి కాకుండా చూడాలన్నారు.సరదాగా మత్తు పదార్థాలను అలవాటు చేసుకొని బానిసలుగా మారుతున్నారని పిల్లల నడవడిక పై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీ ణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని అన్నారు.నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న ఈ విషయన్ని గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలు దూరం అవుతాయి అన్నారు.చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**నడిగూడెం, జూన్ 22, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వము 44 చట్టాలను నాలుగు చట్టాలుగా మార్చి అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నందున ప్రతిఘటించాలని మరో మారు ఉద్యమించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకు ఉద్యమించాలన్నారు. నల్ల చట్టాలతో కార్మికుల జీవనం దుర్భరంగా తయారవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. జులై 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులంతా సమ్మెలో పాల్గొనాలని నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు ఉద్యమించాలన్నారు.

## అవగాహనతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

**కోదాడ, జూన్ 22, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రూరల్ పిఎస్ పరిధి లోని రామాపురం్ల రోడ్ వద్ద రూరల్ సీఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు, హమాలిలకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, ఎక్కడైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించి నివారించడంలో సహకరించాలని కోరారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యం క్షీ ణిస్తుంది అన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యం పాలైతే కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడుతుందన్నారు. మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలను గమనించాలని, అవగాహన తోటే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజువారి కూలీ జీవనం గడుపుతూ, వచ్చిన డబ్బులను మత్తు పదార్థాల కోసం వృధా చేసుకోవద్దని, ఆర్థికంగా నష్టపోవద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కొండమడుగు అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం

*బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ్ఞనాన్ని, ఆశయాలను డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి తరానికి అందించేందుకు కృషి చేయడంలో భాగంగా ఈ జ..నమాల కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబురావు తెలిపారు. సబ్బండ వర్గాల ప్రజలు అందరు భాగస్వాములు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బుశపాక మల్లేశ్, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు చిన్నగల్ల అశోక్, మాజీ వార్డు సభ్యులు మోల్గరం బాల్ నర్సింహ్మా, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు



మంద ఉప్పలయ్య,కాడిగల్ల బస్వయ్య, మంద శ్రీశైలం, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల సురేష్, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, నాయకులు శివగల్ల ధన్ రాజు, బొడ్డు శివ బాబు, ఏర్పుల ప్రేమరాజు, మోల్గరం భరత్, కాడిగల్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలిచిన కునూరు సాయికుమార్ గౌడ్

## ఔస్వంత నిధులతో 30 విద్యుత్ స్తంభాల ఏర్పాటు

*రామన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త*

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ రైతులకు అండగా నిలిచి తన సొంత నిధులతో 30 విద్యుత్ స్తంభాలు గ్రామ రైతుల సౌకర్యార్థం ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా గ్రామంలోని రైతులకు ఎవరికైనా అవసరం ఉంటే ముందుండి ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు సాయికుమార్ గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంపల రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, గోగు సత్తయ్య యాదవ్ ,గోగు లింగయ్య,నేరటి రమేష్, కునూరు రాజు, జెల్లా గోపాల్, కునూరు అశోక్,



గోగు మహేష్, కట్ట పద్మారెడ్డి, గుంత కండ్ల నవీన్ రెడ్డి, బైకాని నరేష్, గోగు రమేష్, బద్దుల రాజు, చింతల వెంకటేష్, కట్ట సత్తిరెడ్డి, కట్ట పాండురెడ్డి,కట్టా అశోక్ రెడ్డి, బైకానిగోపాల్, మారం భూపాల్ రెడ్డి, మెట్టు మధు, రత్నం నరసింహ, గోగు నవీన్, చేపూరి శంకరయ్య, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతున్న అమెరికా

*రామన్నపేట, జూన్22 ప్రభాతవార్త*



యుద్ధోన్మాదపు కాంక్షతో ప్రపంచ దేశాలను అల్లా కల్లోలం చేసేందుకు ప్రయత్నిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. స్థానిక జెపి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన ఆదివారం మొదటి రోజు ప్రారంభించారు. ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు పబ్బతి లింగయ్య ఆవిష్కరించగా,అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు.రాజకీయ శిక్షణ తరగతుల్లో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికా ప్రపంచంలో ఆయుధ సంపత్తితో ఆధిపత్యం చేస్తూ ఇజ్రాయిల్ వంటి దేశాలతో విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక విచక్షణ లేకుండా మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తున్నాడు. తన ఆంక్షలు ధిక్కరిస్తూ నిలబడుతున్న ఇరాన్, పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ ప్రభుత్వం సామాన్యులపై బాంబుల వర్షం కురిపిస్తుందని,భారత్ పాకిస్తాన్ మధ్య జరిగే యుద్ధాన్ని సంబంధంలేని ట్రంప్ మాట్లాడి యుద్ధం నేనే ఆపానని చెప్పి మరోవైపు ఇతర దేశాలపై పైశాచికంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని,సామ్రాజ్యవాద కాంక్షను భారత దేశ ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు ఖండించాలని కోరారు. సిపిఎం కార్యకర్తలు ప్రస్తుత రాజకీయ పరిణామాలను అర్థం చేసుకొని గ్రామీణ స్థాయి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.మనుషుల మధ్య మత వైశ్యమ్యాలు సృష్టించి విచ్ఛిన్నకర పాలన కొనసాగిస్తున్న బిజెపి విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు. మతం మతోన్మాదం అంశంపై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరుతో పరిపాలన కొనసాగిస్తూ భారత రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువల్ని దెబ్బతీస్తుంది తెలిపారు. బిజెపి మత ఉన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,వేముల సైదులు, బొడిగె రజిత, అవనగంటి నగేష్, గాదె నరేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు పులిబిక్షం, తాళ్లపల్లి జితేందర్,కునూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, గంగాదేవి మల్లేశం, గన్నబోయిన శ్రీనివాస్, నాగటి అంజయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం), జూన్ 22 ప్రభాతవార్త:*

మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ సైదమ్మ అనారోగ్యంతో ఆయన అనుకున్న బాధపడుతూ మృతి చెందింది. వారి కుటుంబానికి కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల మల్లేష్ గౌడ్, పంజాల వెంకటేశం గౌడ్, గాజుల సిద్ధ రాములు,గాజుల వెంకన్న,పంజాల శీను, బెజరబోయిన సత్యనారాయణ, ఇందిరాల సంజీవ,వడ్డబోయిన నాగ మైసయ్య, జెట్ట మహేష్, పరకాల నాగరాజ్, ముందసాని సత్తయ్య, బెజరబోయిన నరసయ్య, గజరాజు అనిల్, వడ్డబోయిన ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



# 2,76,787 మంది రైతుల ఖాతాలలో రూ. 327.39 కోట్ల రైతు భరోసా నిధులు జమ

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*సూర్యాపేట జూన్ 22 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,9 1,292 గాను 2,76, 787 మం ది రైతుల ఖాతాలలో రూ. 327.39 కోట్ల నిధులు జమ అయా ్యయని కలెక్టర్ తేజస్ ఒక ప్రకటన లో తెలిపారు.

# మత్తు పదార్థాలకు కు దూరంగా ఉండాలి

*నాగారం జూన్ 22ప్రభాతవార్త:*

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురి మృతి

*బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన మండలంలోని గూడూరు టోల్ ప్లాజా సమీపంలో చోటుచేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ తిరుమలగిరి కి చెందిన తంగెళ్లపల్లి సత్యనారాయణ, ఎర్రోజు రాజు ఇద్దరు కలిసి టీఎస్30 కె 5150 హోండా యాక్టివా దానిపై హైదరాబాదు నుండి భువనగిరి వస్తుండగా మార్గమధ్యంలోని గూడూరు టోల్ ప్లాజా దగ్గర్లో రాత్రి 9:30 సమయంలో టీఎస్ 0 3 ఈ క్యూ 58 60 నెంబర్ గల కారుకు వెనకాల నుండి ఢీకొట్టడంతో యాక్టివా వాహనంపై నుండి ఇద్దరు కింద పడడంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఇరువురిని ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఎర్రోళ్ల రాజు మృతి చెందారు. తంగేళ్లపల్లి సత్యనారాయణ హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. తంగేళ్లపల్లి సోమేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# లింగానాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన

*బొమ్మలరామారం జూన్ 22 ప్రభాతవార్త :*

మండలంలో వాలుతండ కు చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగా నాయక్ తల్లి రెండు రోజుల క్రితం మరణించడం అనే వార్త తెలియడంతో వారి కుటుంబాన్ని ఆదివారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించినారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గూదె బాల నరసయ్య, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాజన్ నాయక్, గొడుగు చంద్రమోళి, పిఏసిఎస్ డైరెక్టర్లు వెంకటేష్ గౌడ్, బేద్య నాయక్, మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్ , బిక్షపతి నాయక్, బాలు నాయక్, రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...






# మద్యం మత్తులో యువకుల ఘర్షణ

### వైన్ షాప్ ఎదుట ఇరువర్గాలు వీరంగం

### .పోలీసులు వచ్చిన ఆగని ఘర్ష. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో





*నేరేడుచర్ల జూన్ 22 ప్రభాతవార్త*

మద్యం దుకాణంలో మద్యం సేవిస్తున్న కొంతమంది యువకులు మధ్యన మాట మాట పెరిగి ఇరు వర్గాల మధ్య తీవ్రమైన ఘర్షణ సంఘటన నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం సాయంత్రం జరిగింది, స్థానికులు తెలిపిన ప్రకారం నేరేడుచర్ల పట్టణంలోని రాంపురం రోడ్డులోని వైన్ దుకాణంలో పట్టణానికి చెందిన నలుగురు యువకులు తోపాటు పెంచికలదిన్నె గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పక్కపక్క టేబుల్ లో కూర్చొని మద్యం త్రాగుతున్నారని, మద్యం తాగుతున్న సమయంలో ఒకరికొకరు మాటకు మాట పెరిగి గొడవ జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లు పేర్కొన్నారుఈ ఘర్షణలో మొదట నేరేడుచర్ల కు చెందిన యువకులను పెంచికల్ దిన్నకు చెందిన యువకులు చితకబాదారనిఈ విషయాన్ని నేరేడుచర్లకు చెందిన యువకులు వారికి సంబంధించిన వ్యక్తులకు ఫోన్ చేసి చెప్పడంతో వారు మూకుమ్మడిగా వచ్చి పెంచికలదిన్నె గ్రామానికి చెందిన ఇద్దరు యువకులపై దాడి చేసినట్లు పేర్కొన్నారు, ఈ ఘర్షణ జరుగుతున్న విషయాన్ని కొందరు పోలీసుల సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పోలీసులు ఆపుతున్న ఆగకుండా పెంచికల్ దిన్న కు సంబంధించిన యువకులను రోడ్డుపై నుండి తన్నుకుంటూ వెళ్లి మురికి కాలువలో పడేసి మరి దాడి చేసినట్లు దాడికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అవుతున్నాయి. తీవ్రంగా గాయపడిన యువకుల పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు పేర్కొన్నారు, ఈ విషయంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపితే కానీ వైన్స్ అనుబంధంగా ఉన్న సిట్టింగ్ రూమ్ లో ఘర్షణకు సంబంధించిన విషయం వెళ్లడవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



*ఖానాపురం, జూన్ 22, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే రైతు భరోసా ఎకరాకు పదిహేనువేలు అని చెప్పి రైతన్నలను మోసం చేసిందని ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటనర్స య్య అన్నారు. ఆదివారం బుదరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ మేనిఫెస్టోలో లేకున్నా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధువేసి అక్కున ఆదుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం పంటకు పంటకు మధ్యలో రెండు పంటలకు సకాలంలో పెట్టుబడి సాయం ఎకరాకు రూ. 5000 అందించి రైతు ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రైతు భరోసా ఎకరాకు రూ.15000 ఇస్తానని హామి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్లమెంట్ ఎన్నికలకు ముందు అరకొరగా ఎకరాకు రూ.5000 ఇచ్చిన చేతులు దులుపుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్, రబీ కాలానికి రైతు భరోసా ఎగ్గొట్టి రూ.7500 నుండి రూ.6000కుదించిందని అన్నారు. మళ్లీ స్థానిక సంస్థలు రాగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల స్టట్ స్టార్ట్ చేసిందని ఎన్నికల దురుద్దేశంతోనే రైతు భరోసా వేస్తున్నారని రైతులు, ప్రజలు గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రైవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుకు ఎకరాకు ఇప్పటి వరకు బాకీపడ్డ 19వేల రూపాయలు భాజప్తగా చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పంట పంటకు నాట్ల నాట్లకు మధ్య రైతుబంధు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా చేయడం వాళ్లకే చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్కటి అమలు చేయక పోవడంతో చేసిన వాటిని అసంతృప్తిగా చేస్తుందని అన్నారు. అధికార పార్టీ నాయకులను గ్రామాల్లో ప్రజలు రైతులు తిరగనిచ్చే పరిస్థితులు లేకనే ఎన్నికల్లో పోవడం కోసం గత్యంతరం లేకనే రైతుబంధు డ్రామా, రాజీవ్ యువవికాసం డ్రామా, ఇందిరమ్మ ఇండ్ల గ్రామాలు, ముందు వేసుకుని ఆడుతున్నారని అన్నారు. రుణమాఫీ అని చెప్పి నేటికి మండలంలో కనీసం 40 శాతం పూర్తి చేయలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పంట రుణాలు ఎత్తుకున్న రైతులకు రెండు లక్షల పైడ డబ్బులు ఎత్తుకున్న వారితో తిరిగి డబ్బులు కట్టించుకొని రైతుల ముఖం చాటేశారని అన్నారు. గ్రామాల్లో తిరిగే అధికార పార్టీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు ఏం అయ్యాయని బేషరతుగా నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు ఆబోతు అశోక్, భూషబోయిన రాజు, క్లస్టర్ ఇంచార్జిలు మౌలానా, గుగులోతు బాలునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాకుబ్‌పాషా, పార్టీ నాయకులు పసునూరి నర్స య్య, భూక్య వెంకన్న, జైపాల్‌రెడ్డి, ల్యాదినేని ఎల్లయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, సుదగాని మురళి, కర్రి కృష్ణారెడ్డి, షేక్ జానీ షరీఫ్, చెడుపాక యాకయ్య, పోతురాజు కరుణాకర్, పసునూరి రాములు, ఇమామ్‌సాబ్, ఎస్‌కె ఆపిఫ్, కుందనపెల్లి ప్రసాద్, తాల్లపెల్లి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్రపూజలు కలకలం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలో క్షుద్రపూజలు కలకలం రేపుతున్నాయి. వెంకటాపూర్ గ్రామ శివారు మందగడ్డ అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం క్షుద్ర పూజలు చేసినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో కుంకుమ, ఆకులు, పసుపు, రక్తపు మరకలు, దుస్తులు, నిమ్మకాయలు వదిలి పెట్టిన ఆనవాళ్లు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. నాలుగు కాళ్ల జంతువును బలి ఇచ్చినట్టు ఆనవాళ్లు కనపడుతుందని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం వరకు ఆనవాళ్లు అలాగే ఉన్నాయి. ఈ పూజలను చూసిన స్థానికులు ఆందోళన చెందారు. ఆ ప్రాంతంలో తరచూ ఇలాంటి క్షుద్రపూజలు జరుగుతుందని స్థానికులు తెలిపారు. పూజలు చేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇలా క్షుద్ర పూజలు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇలాంటి క్షుద్ర పూజలు గ్రామానికి అరిష్టం చేయడానికే ఎవరైనా ఇలా చేస్తున్నారా.? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. క్షుద్ర పూజలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన లబ్దిదారులు



*గట్టుప్పల్,22జూన్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలోని నామాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీ కొంపెల్లి గీత జియోటాగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి అనుసరించాల్సిన నిబంధనలను ఆమె లబ్దిదారులైన కంచుకట్ల సుజాత వెంకటేశ్వర్లు, మారోజు రాజేశ్వరి శంకరాచారి, కంకణాల యాదయ్యలకు స్పష్టంగా వివరించారు. ఆదివారం సెలవుదినం అయినప్పటికీ అధికారులు వచ్చి తమ సేవలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలించింది. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధిపట్ల ప్రభుత్వం తీసుకుంటున్న కృషికి నిదర్శనంగా నిలిచింది. ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకావడంపట్ల లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్త పోరాటసమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, గట్టుప్పల్ మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సుదర్శన్, మహాలక్ష్మి దేవాలయ వైస్ చైర్మన్ చనిగోని యాదయ్య, కంచుకట్ల వెంకటేశ్వర్లు, నెట్టు ముత్యాలు, నడ్డి సంజీవ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంఘ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్భాంధవులైన 108 సిబ్బంది... పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణీ



*చింతపల్లి,22జూన్,ప్రభాతవార్త:*

పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు 108 సిబ్బంది పురుడు పోశారు. చింతపల్లి మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ పరిధిలోని ఇటుకలబట్టీలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పింకికు నెలలు నిండటంతో ఆదివారం తెల్లవారుజామున పురిటినొప్పులురాగా కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. దీంతో గ్రామంలోని గర్భిణివద్దకు వెళ్లిన 108 వాహన సిబ్బంది ఆమెను చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతుండగా, పురిటినొపులు అధికమవడంతో వాహనాన్ని అక్కడే ఆపి 108 సిబ్బంది ఈయంటి రవినాయక్(208482), పైలట్ సైదులు, ఆశ వర్కర్ కమల సహాయంతో అంబులెన్స్‌లోనే సుఖప్రసవం చేశారు. దీంతో పింకీ 5వ కాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు తల్లి, బిడ్డను పరిశీలించి, ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమయస్ఫూర్తితో గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

# అన్నదాతలకు అండగా ఆర్థిక భరోసా

**- హర్షం వ్యక్తంచేస్తున్న రైతులు**

**- ఇప్పటివరకు 211.21కోట్ల నిధులు రైతుల అకౌంట్‌లలో జమ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : దేశానికి వెన్నెముక అయిన రైతన్నను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా పథకంద్వారా జిల్లాలో ఇప్పటివరకు 175563మంది రైతులు లబ్ది పొందారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వానాకాలం పంటసాగులో పెట్టుబడి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతుభరోసా పథకం ద్వారా అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నదన్నారు. జిల్లాలో వానాకాలం 2025రైతు భరోసాలో భాగంగా పంట పెట్టుబడి సాయం కింద 175563 మంది రైతులకు గాను 211.21కోట్ల నిధులు నేరుగా రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 215వేల ఎకరాల్లో వరి, 125వేల ఎకరాల్లో పత్తి, 3670ఎకరాల్లో మొక్క జొన్న, 3500ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 349930ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయాత్తమవుతున్నారని తెలిపారు. ఇందుకోసం 6359మెట్రిక్ టన్నుల యూరియాను, అలాగే సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు అమ్మకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.



**- మండలాల వారీగా రైతు భరోసా నిధుల విడుదల వివరాలు..:**

చిల్పూర్ మండలంలో 12,571మంది రైతులకు గాను 14.90కోట్ల రూపాయలు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 14085మంది రైతులకు గాను 15.57కోట్లు, లింగాల గణపురం మండలంలో 14386మంది రైతులకు గాను 18.08కోట్ల రూపాయలు, రఘునాథపల్లి మండలంలో 20077మంది రైతులకు గాను 24.76కోట్ల రూపాయలు, జఫర్గడ్ మండలంలో 14609మంది రైతులకు గాను 16.39కోట్ల రూపాయలు, బచ్చన్నపేట మండలంలో 17431మంది రైతులకు గాను 21.77కోట్ల రూపాయలు, జనగాం మండలంలో 15076మంది రైతులకు గాను 17.86కోట్ల రూపాయలు, నర్మెట్ట మండలంలో 10430మంది రైతులకు గాను 12.51కోట్ల రూపాయలు, తరిగొప్పుల మండలంలో 8048మంది రైతులకు గాను 9.77కోట్లురూపాయలు, దేవరుప్పుల మండలంలో 16558మంది రైతులకు గాను 20.67కోట్ల రూపాయలు, కొడకండ్ల మండలంలో 9792మంది రైతులకు గాను 11.80కోట్లరూపాయలు, పాలకుర్తి మండలంలో 22500మంది రైతులకు గాను 27.06కోట్ల రూపాయలు జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.

**- రైతు భరోసా పడింది.. రుణమాఫీ అయ్యింది..: సింగిరెడ్డి సత్తయ్య(ఈరవెన్ను, పాలకుర్తి)**



రైతు భరోసా కింద ప్రభుత్వం నాకు సహాయంచేసింది. నాకు 5ఎకరాల 24గుంటల భూమి ఉండగా తరా.33,600 రైతుభరోసా కిందసాయంగా నా అకౌంట్‌లో జమ అయ్యాయి. వానాకాలం పంట పెట్టుబడికి ఈ సాయం మాకు ఎంతగానో దోహదపడుతుంది. రైతులపక్షాన నిలబడుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు.

**- ఎరువులు, విత్తనాలకు వాడుతాము..: గండ్ల రంగయ్య (శివునిపల్లి - స్టేషన్‌ఘన్‌పూర్)**



నాకు 6.06ఎకరాల భూమి ఉండగా పెట్టుబడి సాయం కింద రూ.36,900 జమ అయ్యాయి. సమయానికి ఎరువులు, విత్తనాలు కొనుకున్నేందుకు గాను ఈ డబ్బులు ఉపయోగపడుతాయి. పంట పెట్టుబడికి సాయం అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

# కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన 30 కమ్యూనిస్టు కుటుంబాలు**



నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల అభివృద్ది సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డుకు చెందిన కందికట్ల వీరేష్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 30 కుటుంబాలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి



ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్టణ ప్రజలకు, గ్రామ ప్రజలకు అందుతున్నాయని అన్నారు. పథకాలను ప్రజలకు అందించేందుకు అందుబాటులో ఉండి అందిస్తున్నామన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలో కనీస సౌకర్యాలు పట్టించుకోలేదని, ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర ఏడాది కాలంలోనే అభివృద్ధి గణనీయంగా జరిగిందన్నారు. పట్టణంలో వీది వీదిన సీసీరోడ్ల నిర్మాణం, సైడు కాల్వల నిర్మాణం జరుగుతుందని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశామన్నారు. రైతులకు రెండులక్షల రుణమాఫీ, రైతు భరోసా అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒకటవ వార్డు ప్రజల కోరిక మేరకు కాలని అభివృద్ధితో పాటు ఇండ్లులేని వారికి ఇండ్లు, ఆరోగ్య పరిస్థితులను కూడా ఆలోచన చేసి ఆదుకుంటామని నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ నిత్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పులిపాక రాజేష్, ఎండి.ఆరిఫ్, పులిపాక నాగరాజు, ముప్పారపు రాజేందర్, బాబా, ఎస్‌కె.సర్దార్, మల్లేషు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవుల త్యాగాలు ప్రజా ఉద్యమాలకు స్పూర్తిదాయకం

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



అమరజీవుల త్యాగాలు ఎంతో స్పూర్తిదాయకమని సమసమాజ స్థాపనకే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సభ్యుడు అమరజీవి కుక్కల యాకయ్య సంతాప సభ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టటం చనిపోవడం సహజమైనప్పటికి కష్టజీవుల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితిగా ఎర్ర జెండా పట్టుకొని కృషి చేసి కడవరకు జీవించిన అమరవీరులకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, కుటుంబ బాబురావు, వంగాల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, దామ సాంబయ్య, మోటం సురేష్, బండారి మల్లేష్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ మహాసభలను జయప్రదం చేయాలి

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



ఈనెల 24న రాష్ట్ర బీసీ మహాసభలను జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల రవి అన్నారు. నర్సంపేట డిపో గేటు ముందు తెలంగాణ ఆర్టీసి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఎనిమిదవ మహాసభపోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బీసీ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## సంగమేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడికి నివాళ్లర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

సంగెం, జూన్ 22, ప్రభాతవార్త



సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ నాగేశ్వరప్రసాద్ శర్మ శనివారం రోజున తమ స్వగృహంలో అచేతన శివైక్యం పొందిన సందర్భంగా ఈ విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం రోజున ఆయన స్వగృహానికి విచ్చేసి అర్చకస్వామి యొక్క భౌతిక దేహానికి పూలమాలలు వేసి ధర్మారెడ్డి తమ అశ్రునయనాలతో ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు ఆలయ పూజారులైన, సంగెం మండల గ్రామ పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు అప్పె నాగార్జునశర్మను వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి నేనున్నానంటూ వారికి మనోధైర్యం కల్పించి ఓదార్చారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి వ్యాఖ్యనిస్తూ నాగార్జున శర్మవారు అకాల మరణం పొందడం చాలా బాదాకరమని అతని అర్చక సేవ ద్వారా ఎన్నో కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. మేము మాకుటుంబం సమేతంగా సంగమేశ్వరదేవాలయాన్ని సందర్శించినప్పుడు స్వామియొక్క ఆశీర్వచనం ద్వారా మేము మా కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉన్నామని ఆయన తెలిపారు. బాదాప్తర్యంగా వ్యక్త పరిచారు. ఈ సంతాప సందర్భంలో జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, పులుగూరి సాగర్‌రెడ్డి, దూప సమ్మయ్యయాదవ్, మాజీ ఎంపిపిలు బుక్క మలయ్య, కక్కెర్ల సదానందం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, కొదూరి సదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి రంగరాజునర్సింహస్వామి తదితర నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# నల్గొండ జిల్లా కేంద్రంలో ఒలంపిక్ రన్

*నల్గొండ టౌన్ జూన్ 22, ప్రభాతవార్త:*

నల్గొండ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలింపిక్ రన్ కార్యక్రమం ఆదివారం నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ నాగర్జున డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమై ఇండోర్ స్టేడియంలో ముగిసింది. ఈ సందర్భంగా ఒలింపిక్ సంఘం చైర్మన్ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని క్రీడా సంఘాలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం నల్గొండ దీల్రీపీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా ను క్రీడలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్, సెక్రటరీ గొట్టిపాటి కర్తయ్య, వైస్ ప్రెసిడెంట్ ఇమామ్ కరీం, ట్రెజరర్ బొమ్మపాల గిరిబాబు, తెలంగాణ శిదీ, శినిగి అసోసియేషన్ నల్గొండ జిల్లా కార్యదర్శి నారాయణ కవిత, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్



కార్యదర్శి దగ్గుపాటి విమల, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బండారు ప్రసాద్, గుండెబోయిన లింగయ్య, వివిధ క్రీడా సంఘాల ప్రతి నిధులు, కోచెస్ ప్రకాష్, యావర్, యూనస్, ఏకస్వామి మరియు దీళితి ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో వ్యవసాయ రైతులకు రక్షణ లేదు

## మోడీ పాలనలో ఉపాధి హామీకి నిధుల కోత, కార్పొరేట్ శక్తులకు మో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె

*నల్గొండ టౌన్ జూన్ 22, ప్రభాతవార్త:*



మోడీ ఆర్థిక విధానాలవల్ల, వారి పాలనలో వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగం సంఘటితంగా. జులై 9 సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషకహారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే ఆత్మగౌరవం ఉంటుందని, పేదరికం పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందుతాయి, బ్యాంకు రుణాలు కూడా వస్తాయని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేయాలని. డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూమిలేని పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు తేలకలపల్లి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సిరిశాల గిరి కుమార్, అశ్విని, దండంపెల్లి యాదయ్య, కృష్ణ, సర్దార్ అలీ, మారయ్య, చెరుపల్లి శివమ్మ, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలి

*బీబీనగర్, జూన్ 22 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ని ఫేమస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పొట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన మాదిగ ఉపకులాల జ్ఞానచైతన్య సదస్సు లో ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసిం పాల్గొని మాట్లాడుతూ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగం రాజకీయాలపై ప్రసంగిస్తూ విద్య తోనే బడుగు బలహీన వర్గాలు కు విముక్తి కలుగుతుంది అని చెప్పారు. యువతి యువకులు విద్యలో రాణించి ప్రతి ఒక్కరూ మాదిగలు వ్యాపారంలో అభివృద్ధి చెందాలని వారు సూచించారు. డాక్టర్ అప్పికట్ల భరత్ భూషణ్, పే బ్యాక్ టు సొసైటీ అధ్యక్షులు మలిదశ ఉద్యమ కారులుఏపూరి సోమన్న లు మాట్లాడుతూ విద్యతో విముక్తి చదువుతూనే మన లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగారం అంజయ్య, డాక్టర్ బొల్లిపెల్లి కుమార్, డాక్టర్ సిలివేరు మహేష్, బట్టు రామచంద్రయ్య, రవి వర్ధన్, బొల్లెపల్లి శ్రీనివాస్, గోస్కొండ సంజీవరావు, పొట్ట శ్రీనివాస్, దుబ్బ రామకృష్ణ, ఇటుకల దేవేందర్, జ్ఞాన చైతన్య సదస్సుకో కన్వీనర్ పొట్ట నవీన్ కుమార్, పొట్ట నరసింహ్మా, ఆర్గనైజర్స్ పొట్ట వెంకటేష్, పొట్ట మహేష్ కుమార్, పొట్ట సంజీవ, పొట్ట దివాకర్, పొట్టనరేష్ కుమార్, పొట్ట రాజు, పొట్ట నాని, మంచాల లింగస్వామి, ఒగ్గు నాగరాజ్, గోసుకొండ మహేష్,పొట్ట భాస్కర్, పొట్టభరత్ కుమార్, బంగారి సురేష్, మద్దూరి నర్సింగరావు,మల్కారి భరత్, పొట్ట సుధాకర్, పొట్ట నర్సింగ్, పొట్ట బాలరాజు, తిక్క నరేష్, మొగిలి పాక సత్తయ్య, వంగపల్లి దేవేందర్, పొట్ట అరుణ్, ఒట్ల సుధాకర్, గోస్కొండ శ్యామ్, పొట్ట టిల్లు, పొట్ట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

*మిర్యాలగూడ, జూన్ 22 ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య అన్నారు.నశాముక్త్ భారత్ అభియాన్లో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అదేశాల మేరకు అదివారం మిర్యాలగూడ రూరల్ స్టేషన్ పరిధిలోని 46 గ్రామపంచాయతీల్లో పోలీస్ అఫీసర్లతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనపైగ్రామస్తులకు అవగాహన కల్పించి వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రాములునాయక్, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో అక్రమ డిక్టేషన్లు రద్దు చేయాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి

*నల్గొండ టౌన్ జూన్ 22,ప్రభాత వార్త:*

ఈరోజు టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి గారి అధ్యక్షతన ఆఫీస్ బేరర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కొంతమంది ఉపాధ్యాయులు రాజకీయ నాయకుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డిఫ్యూటేషన్లతో వెళుతున్నారు. వారు పీఏ పల్లి, అడవిదేవులపల్లి, చండూరు, గుడిపల్లి లాంటి మండలాల నుండి హైవే ప్రాంతాలైన కట్టంగూరు, నకిరేకల్లు, కేతపల్లి మండలాలకు అక్రమంగా డిప్యూటేషన్ పై రావటం జరుగుతుంది. ఈ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి. లేనట్లయితే జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు పోరాట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు మ్యూచువల్ బదిలీలలో భాగంగా వారి ఇష్టంతో పీఏ పల్లి లాంటి మండలాలకు వచ్చి వారి పలుకుబడిన ఉపయోగించుకొని పట్టణ ప్రాంతాలకు దగ్గర ప్రదేశాలకు డిప్యూటేషన్ లపై వెళుతున్నారు .వాస్తవంగా వెనుకబడిన మారముల మండలాలకు ఉపాధ్యాయులు అవసరం ఉంది. అక్కడ ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వర్గాల విద్యార్థులు అధికంగా ఉన్నారు. పిల్లల అవసరాలు చూడకుండా ఇలా అక్రమ డిప్రెషన్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల అవసరాలకు కాకుండా ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కొరకు ఈ డిప్యూటేషన్లను ఉపయోగించుకుంటున్నారు. కావున ఇలా డిప్యూటేషన్ పై వెళ్లిన వారిని వెంటనే వెనుకకు పిలిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బి అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, కోశాధికారి వడిత్య రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, సిహెచ్ .అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, గేర నరసింహ, ఎం శ్రీనివాసరెడ్డి, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమరాజు సైదులు, వై. యాదగిరి, చిన్న వెంకన్న, వేదశ్రీ, మురళయ్య, నరసింహామూర్తి, భాను ప్రకాష్, వరలక్ష్మి ్మ, ఎర్ర నాగుల సైదులు, రాగి రాకేష్, గిరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కుల వ్యవస్థపై పోరాడాలి: స్కైలాబ్ బాబు



**కట్టంగూర్, జూన్ 22, ప్రభాతవార్త,**
సమాజంలో పేదల ఐక్యతకు వ్యతిరేకంగా కులవ్యవస్థ తీవ్ర రూపం దాల్చిందని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం రోజున కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల కట్టంగూరు మండల కేంద్రంలోని వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగినవి. ఈ సందర్భంగా ప్రారంభ ఉపన్యాసం చేస్తూ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నిచ్చెన మెట్ల వ్యవస్థ ద్వారా కింది కులాలను పైకులాలను అత్యంత హీనమైన స్థితిలో చూస్తున్నారని కుల వ్యవస్థ వలన సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. మనుషులను మనుషులుగా చూసి పరిస్థితులు లేవని తెలియజేశారు. దళితులు సామాజిక ఆర్థిక సమానత్వం కోసం అంటరానితనం పోవాలని ఆత్మగౌరవంగా జీవించాలని కుల నిర్మూలన ప్రధాన లక్ష్యంతో సంఘం ఏర్పడిందని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. దళితులకు సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేశారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిర్వీర్యం చేశారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క లబ్ధిదారునికి కూడా రుణం ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా కొండేటి శ్రీను ఉన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెవిడాల పరుశరాములు, కోడి రెక్క రాధిక, జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ, పెరిగే విజయకుమార్, గాదే నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శిగా దైద శ్రీను, బొళ్ళు రవీంద్ర కుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, దైదా దేవయ్య, టాక్కెళ్లపల్లు శ్యామ్, వంగూరి శ్యామ్, బోల్లేపల్లి రవి, బొంగురాల వెంకన్న, చిలుమల రామస్వామి, దండు రవి, వంగూరి వెంకన్న, బొల్లంపల్లి రవి పాల్గొన్నారు.

# గీత కార్మికున్ని పరామర్శించిన ప్రసన్న రాజ్

**కట్టంగూర్, జూన్ 22, ప్రభాతవార్త,**
మండలంలోని కలిమేర గ్రామానికి చెందిన చెనగోని శంకరయ్య గౌడ్ ఇటీవల తాడిచెట్టు పై నుండి పడి కుడికాలు విరిగి హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి విశ్రాంతి తీసుకున్న విషయాన్ని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ వారి కుటుంబానికి అండగా ఉంటానని చెప్పి వారికి 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఉట్కూరు ఏడుకొండలు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, మండల సీనియర్ నాయకులు మేకల రమేష్, పా దూరి శిప్పాల్ రెడ్డి, పాదూరి ప్రవీణ్ రెడ్డి, పిన్నపురెడ్డి జాన్ రెడ్డి, తండు సోమయ్య గౌడ్, అంతటి రాములు గౌడ్ , రాచకొండ లింగయ్య, గడ్డం లక్ష్మి ్మ, చనగోని నరేష్ గౌడ్, కత్తుల నాగయ్య, కత్తుల నరసింహ, ఆర్టిసి బెల్లి రాజు యాదవ్, కుంచం మహేష్, వరికుప్పల సైదులు, రూపని వెంకన్న,



రూపని వెంకటయ్య, బెల్లి లింగం యాదవ్, కత్తుల నరసింహ, కట్ట శంకర్, కాడింగ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# మూసి కుడికాలువ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 22**
కేతేపల్లి మండలంలోని సిపిఎం మండల కమిటీ బృందం మూసి ప్రాజెక్టును సందర్శించి కుడి కాలువ లో జరుగుతున్నటువంటి నిర్మాణ పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా సిపియం పార్టీ జిల్లా నాయకులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ మూసి ప్రాజెక్టు ఇప్పటికే నిండి ఉన్నందున ఖరీఫ్ సీజను ప్రారంభమై వరి నార్లు పోసి నాట్లు వేయడానికి రైతులు సిద్ధమవుతున్న సమయంలో మూసి కుడికాలువ మరమత్తు పనులను అధికారులు ప్రారంభించారు దీంతో వరి పండించే రైతులకు నీళ్ల సకాలంలో అందక రైతులు నష్ట పోయే ప్రమాదం ఉంది మరియు కుడి కాల్వ నిర్మాణ పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించి పని వేగవంతంగా జరిగేటట్లు చూడాలనిఅన్నారు. మూసి ప్రాజెక్ట్ అధికారులు స్పందించి వెంటనే నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య రైతు సంఘం జిల్లా నాయకులు కోటలింగయ్య శ్రీను సుంకరి సత్తయ్య నీలం సైదులు సోమయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**కట్టంగూర్, జూన్ 22, ప్రభాతవార్త**
,క్రీడా పోటీల ద్వారా క్రీడాకారులలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ మండల కేంద్రంలో జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు సందర్బంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహద పండుతాయని, దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్ పాడుచే చేసుకోవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదుగాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా



స్వీకరించాలన్నారు. జిల్లా స్థాయి టోర్నమెంట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులైన ఐతగోని సైదులుగౌడ్ ను ఆయన అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో నల్లగొండ హడ్డు టీం విజయం సాధించగా మొదటి బహుమతి రూ.30వేల విలువైన కప్ ను కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి బహుకరించారు. ద్వితీయ బహుమతి మిట్టపల్లి శివ రూ. 20వేలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్ని టీంల క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, పులిగిల్ల అంజయ్య, మాజీ ఎంపీటీసీలు ఐతగోని నర్సింహ్మ, గట్టిగొర్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్, సోమగాని రామకృష్ణ గౌడ్, ఎరుకల శశి కుమార్ గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, కొంపెల్లి శ్రీకాంత్, ఆకుల సోమేశ్వర్, గోశిక అంజన్ కుమార్, తండు గిరి, చిక్కుల లింగయ్య, పాల్గొన్నారు

# కేజీబీవీలో బాలికలకు అవగాహన సదస్సు



**డిండి, జూన్ 22, ప్రభాతవార్త**
డ్తిండి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలలో బాలికల అవగాహన సదస్సు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించారు. చైల్డ్ మ్యారేజ్ మిషన్ వాత్సల్య వ్యక్తిగత పరిశుభ్రత బ్యాడ్ టచ్ గుడ్ టచ్ ఫోన్ వాడడం వల్ల కలిగే ఇబ్బందులు న్యూట్రిషన్ ఫుడ్ పిల్లలపై లైంగిక నేరాలు పోస్కో చట్టం మాదక ద్రవ్యాల నివారణ గురించి, మేనరికపు వివాహాల ప్రభావం గురించి, హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కస్తూర్బా ఎస్ హెచ్ఓ లక్షి ్మ, టీచర్ పావని, ఏ ఎన్ ఎం రుక్సానా, హెల్త్ స్నేహ కస్తూర్బా సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, సత్యవాణి, సరస్వతి, పద్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి పూర్తి స్థాయిలో నిర్మూలించాలి



**మేళ్లచెరువు జూన్ 22 ప్రభాతవార్త**
వేపలమాధారం గ్రామంలో ఆదివారం పోలీస్‌శాఖ ఆధ ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పూర్తి స్థాయిలో నిర్మూలించాలని పిలుపునిచ్చారు. యువకులు తమ బంగారు భవిష్యత్ కోసం క్రమశిక్షణగా ఉండాలని కోరారు. డ్రగ్స్ అమ్ముతున్న వారి సమాచారం, డ్రగ్స్‌కు అలవాటుపడిన వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదక ద్రవ్యరహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని అన్నారు. డ్రగ్ ్స, గంజాయి మాదక ద్రవా ్యలకు బానిసలు కావద్దని, వాటి నిర్మూలన కొరకు

# ఘనంగా పారాయణములు, హోమములు





**మేళ్లచెరువు జూన్ 22 ప్రభాతవార్త**
స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యనమస్కార ములు, సూర్యపారాయణములు, అర్చనలు, సౌరహోమ ములు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మురుగు నీరు పట్టించుకోని అధికారులు

## -అధ్వానంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

*మిర్యాలగూడ, జూన్ 22 ప్రభాతవార్త*

పట్టణంలోని పదవ వార్డు రవీంద్రనగర్‌లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం టూటౌన్ కార్యదర్శి బావండ్లపాండు అన్నారు. ఆదివారం రవీంద్రనగర్ ఏర్పడి 20 ఏళ్ల కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు రోడ్లు డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉండి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తుందని, డ్రైనేజీలను మెరుగుపర్చాలని, గతంలో పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఫలితంలేకుండా పోయిందని ఆరోపించారు. వెంటనే రవీంద్రనగర్‌లో డ్రైనేజీ కాలువలు



నిర్మించాలని, లేని పక్షంలో కాలనీ ప్రజలుపెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు నీరజ, మల్లేష్, సిలివేరు వేణు, అన్వర్, కవిత, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో సిసి కెమరాల రిపేరు

*చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త*



దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధర్మోజిగూడెం బిజెపి సీనియర్ నాయకులు పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధర్మోజిగూడెంలో నిరుపయోగంగా ఉన్న సిసి కెమరాలను గ్రామానికి చెందిన దుప్పెల్లి వీరేశం-నర్సమ్మ దంపతులు సహకయరంతో మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దాతలను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుణిగంటి స్వామి, పిసాటి దామోదర్‌రెడ్డి, జక్కుల శ్రీశైలం, పగిళ్ల లింగారెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, సుర్కంటి లింగారెడ్డి, వల్లబోతు యాదయ్య, అంబాల రాములు, ఏశపుని ఈశయ్య, పిసాటి నర్సిరెడ్డి, కొంతం సత్తిరెడ్డి, దుప్పెల్లి శ్రీకాంత్, జంగం సాయికిరణ్ తదితరులున్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా ఆకుల లక్ష్మమ్మ

*చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో మదర్ డెయిరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆకుల లక్ష్మమ్మ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బందెల చంద్రయ్య, కేతిట్టి సుజాతలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం, నాయకులు చేవెళ్లి శివకృష్ణ, తదితరులున్నారు.

## మహాసభను జయప్రదం చేయండి

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:అధిక సంఖ్యలో ఆర్టీసీలో పని చేస్తున్న బీసీ బిడ్డల ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఈనెల జూన్ 24 మంగళవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర 8వ మహాసభకు ఆర్టీసీ కార్మికులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్లను వరంగల్ 1, 2 డిపో ప్రధాన ద్వారాల వద్ద ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రజా రవాణా ఆర్టీసీ సంస్థలో అధిక సంఖ్యలో పని చేస్తున్న బీసీ బిడ్డలైనటువంటి పురుష, మహిళా ఉద్యోగులకు సంబంధిగురవుతున్నారని అన్నారు. ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహనా కార్యక్రమం.

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 22 :*



మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాలలో భాగంగా, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లగుట్టలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై చిల్పూరు మండల ఎస్సై నవీన్ కుమార్ మరియు ట్రైనీ ఎస్ఐ మహేష్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్లు తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను,సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి, నాడీ వ్యవస్థపై మాదకద్రవ్యాల ప్రభావం గురించి మరియు సైబర్ క్రైమ్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ ఇట్టి విషయాలను వారి కుటుంబ సభ్యులకు తెలియజేసి సమాజాన్ని యాంటీ డ్రగ్స్ సమాజంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ రావు, సౌభాగ్య లక్ష్మి, నరసింహారావు, ప్రకాష్, లక్ష్మి, యాకూబ్ పాషా, అలకానంద, శోభారాణి, రమేష్, అరుణాదేవి, దేవ్ సింగ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారికి కోటి రూపాయలతో రథంఆలయ పాలకమండలి తీర్మానం

*జూన్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తేది: 26062025 గురువారం నుండి 15 రోజుల పాటు జరుపబడే శాకంభరీ నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్లు గురించి చర్చించడానికి సమావేశమైన ఆలయ పాలక మండలి (ధర్మకర్తల మండలి) కంచి కామాక్షి , అమ్మవారి రథాన్ని పోలిన రథాన్ని భద్రకాళీ అమ్మవారికి ఒక కోటి రూపాయలతో తయారుచేయించడానికి తీర్మానించింది. అమ్మవారి గుడి చుట్టూ మాడవీధులు నిర్మాణం పూర్తవుతున్నందున ఇకపై అమ్మవారికి జరిపే వాహన సేవలు, రథ సేవ ఇత్యాదులు మాడవీధుల గుండానే జరుపుతారు. ఇప్పటి వరకు ఆలయానికి మాడవీధులు లేనందున ప్రదక్షి ణ ప్రాకారంలోనే ఈ సేవలు నిర్వహించబడుతున్నాయి. ఇకపై అన్ని సేవలు మాడవీధుల గుండానే జరుపబడతాయి. ఈ దిశలో భాగంగా వాహన సేవలు జరుపడానికి రథోత్సవం జరుపడానికి పెద్ద రథం కంచికామాక్షమ్మ రథాన్ని పోలిన రథం జగము శాస్త్రం ప్రకారం రథం చేయడానికి చర్చించగా దాదాపు కోటి రూపాయలు ఈ రథానికి ఖర్చవుతుందని శ్రీవర్ధితాదారుమయమైన (టేకు చెక్కతో) రథం తయారు చేయించడానికి ధర్మకర్తల మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ధర్మకర్త డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం (చైర్మన్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్మకర్తలు తొనుపునూరి అనంతుల శ్రీనివాస్ రావు మరియు ఎక్స్ ఆఫీషియో మెంబర్గా పార్నంది నర్సింహమూర్తి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి అమ్మవారి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. శేషు భారతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## బాధితునికి రేషన్ సరుకుల పంపిణీ

*మిర్యాలగూడ, జూన్ 22 ప్రభాతవార్త*




ప్రమాదవశాత్తు కాలు విరిగిన మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గానగర్‌కు చెందినగోకుల్ అనే బాధితుడికి ఆదివారం అమీర్‌అలీ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్‌అలీ నెల రోజులకు సరిపడే రేషన్ బియ్యం అందజేశారు.ఫాతిమా ఎన్విరాన్మెంట్ డవలప్‌మెంట్ సొసైటి ఫౌండేషన్ అండ్ చైర్మన్ మహమ్మద్ ఫర్వేజ్, మహమ్మద్ నాజర్‌అలీమీర్జా, సందీప్, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సమఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్

*జూన్ 22, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :శనివారం సాయంత్రం ఆర్టీసీ వరంగల్ 2 డిపోలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొన్నారు. సందర్భాన్ని పురస్కరించుకొని డి. విజయభాను మాట్లాడుతూ కార్పొరేషన్ ముందుకెళ్లాలంటే విధులకు ఆబ్సెంట్ కాకుండా ఉండాలని, ఎటువంటి యాక్సిడెంట్లు జరగకుండా చూసుకోవాలని, మంచి ఆరోగ్యాన్ని ఫిట్ గా ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ జాగ్రత్తగా డ్యూటీ చేసుకొని మన రీజియన్ ను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని అన్నారు. అలాగే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం చిత్తశుద్ధి అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం ఆర్టీసికి వరమని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని, ప్రతి ఒక్కరూ అవార్డు అందుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. అవార్డులు అందుకున్న వారిలో మొత్తం 14 మంది కండక్టర్లు, 6 గురు హైర్ బస్ డ్రైవర్లు, అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, జేబీఎం విద్యుత్ బస్సుల మేనేజర్ వేణుమాధవ్ , డి ఎం ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్, సేఫ్టీ వార్డెన్ ఎస్ బి రావు, డిఐ స్వామి, ఏడీసీలు , కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరమార్శ.

*శాయంపేట, జూన్ 22, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ సోదరుడు ఆర్మీ జవాన్ ప్రవీణ్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటారమణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కొప్పుల గ్రామానికి చెందిన సామల రమేష్ బాబు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు గంగుల మనోహర్ రెడ్డి,గడిపే విజయ విజయ్ కుమార్,తిరుపతి రెడ్డి, మారపల్లి నందం, అరికిల్ల దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, వెంకటేష్, గంట శ్యాంసుందర్ రెడ్డి,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫత్తేపురం గుట్టమీద బయటపడ్డ అమ్మవారి విగ్రహం

నేరేడుచర్లజూన్ 22 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో ఆదివారం పెద్ద గుట్ట మీద ఉన్న పుట్టని కదుగుతుండగా అమ్మవారి పురాతన విగ్రహం బయటపడింది. గ్రామానికి చెందిన నూకల రాంరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి.మచ్చ గోపాల్, రమేష్, ప్రదీప్, రాంబాబులు పుట్టను కదుగుతుండగా అమ్మవారి విగ్రహం వెలుగు చూసింది. వెంటనే అమ్మవారిని అక్కడే తాత్కాలికంగా ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ వేసి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహం బయటపడ్డ విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలువచ్చి పూజలు చేస్తున్నారు

## అంధకారంలో జాతీయ రహదారి

### రాత్రి సమయంలో పెరుగుతున్న ప్రమాదాలు



నేరేడుచర్ల జూన్ 22 ప్రభాతవార్త

జడ్చర్లభద్రాచలం జాతీయ రహదారిపై నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలపై విద్యుత్ లైట్లు వెలగకపోవడంతో అంధకారంతో నుండి రాత్రి సమయంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి, జాతీయ రహదారిపై పట్టణ గ్రామాలలో నిర్మించిన డివైడర్లపై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల నిర్వహణ జాతీయ రహదారి గుత్తేదారులదే అయినప్పటికీ ఈ రహదారి నిర్మాణం పూర్తయి దీర్ఘకాలం అవుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు వెలిగిన సంఘటనలు లేవు, అంతేకాకుండా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయంలో వాహన చోదకులు గమనించకుండా తరచూ ప్రమాదాలు జరగడం కాకుండా వాహనాలను డివైడర్లకు ఢీ కొట్టిన సంఘటనలు కూడా జరుగుతున్నాయి, రాత్రి సమయంలో రహదారిలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం, ఆవులు. గేదెలు రహదారికి అడ్డంగా నిలబడటం పడుకొని ఉండడంతో గమనించని వాహన చోదకులు ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు, సంబంధిత జాతీయ రహదారి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని స్థానిక ప్రధాన కూడలి వద్ద ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేసి, మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలపై విద్యుత్ లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకుని ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు


## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్వదేశాగమనం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త:



మే 27 న అమెరికా లోని డల్లాస్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్స వ బహిరంగ సభకు యువనేత, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉద్యమ నేత, మాజీ మంత్రివర్యులు, గుంటకండ్ల జగ దీష్ రెడ్డి హాజరై అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని జిల్లా కేంద్రం సూర్యాపేటకు ఆదివారం వచ్చారుజ హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ లు ఆయనను ప్రత్యేకంగా కలిసి స్వదేశాగ మన శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా మాజీమంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నియోజకవర్గం వ్యాప్తంగా విజయ వంతం చేయడంలో నాయకుల కార్య కర్త ల కృషిని అభినందిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ అధ్యక్షుడు వీరమల్ల సుందరయ్య, అశోక్ లు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా ధూళిపాల,, కార్యనిర్వాహక కార్యదర్శిగా కోలా



హుజూర్ నగర్ టౌన్, జూన్ 22, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డిగా ధూళిపాల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి గా కోలా



నాగేశ్వరరావు లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వ ర్లులు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నియామక పత్రాలు అందజేశా రు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన ధూళిపాల శ్రీనివాసరావు, కోల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవ య్య కు, ప్రధాన కార్యదర్శి జిల్లే పల్లి వెంకటేశ్వర్ల కు ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం తమ పై ఉంచిన నమ్మకాన్ని కాపాడుతూ మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలియజేశారు. హుజూర్ నగర్ ప్రాంతానికి చెందిన ధూళిపాల శ్రీనివాస్, కోలా నాగేశ్వరరావు లకు రాష్ట్ర నాయకత్వం బాధ్యతల లో నియమించినందుకు హుజూ ర్ నగర్ ప్రాంత మున్నూరు కాపు సంఘం నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు శాసనాల నాగ సైదయ్య, గంధం శ్రీనివాస్, శ్రీ రాఘవయ్య, వెంకటేష్,రాము ఆవుల వెంకటయ్య, వీరస్వామి, తోట నర్సింగరావు, ఏనుగుల సత్యనారాయణ, సత్యబాబు, కాల్వ వెంకటేశ్వరరావు, హర్షం వ్యక్తం చేస్తూ నూతనంగా నియ మించబడిన ఇరువురికి అభినం దనలు తెలిపారు.

## మత్తుపదార్థాలకు బానిసైతే జీవితం కోల్పోయినట్లే




నేరేడుచర్ల జూన్ 22 ప్రభాతవార్త

మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం కోల్పోయినట్లేనని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ అన్నారు, ఆయన ఆదివారంమాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలలో భాగంగా నేరేడుచర్ల స్థానికలారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద లారీ డ్రైవర్లకు, కూలీలకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు ,ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని కోరారు, ఎక్కడైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించి నివారించడంలో సహకరించాలని కోరారు. సుదూర ప్రాంతాలకు వాహనాలు నడుపుతూ అలసిపోయి డ్రగ్స్ కు ఎవరైనా అలవాటు పడితే తాత్కాలిక సుఖం వచ్చిన ఆరోగ్యం క్షీ ణిస్తుందని తెలిపారు. మత్తు పదార్థాలు వి నియోగించడం వల్ల నాడీ వ్యవస్థ పూర్తిస్థాయిలో క్షీ ణిస్తుంది అన్నారు. విపరీతమైన మత్తులో ప్రమాదాల బారిన పడతారని తెలిపారు. ఎవరపాల్గొన్నారు విక్రయించిన, వినియోగించిన పోలీసులు సమాచారం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ఎంఆర్ పిఎస్ నూతన కమిటీ ఎన్నిక



నేరేడుచర్ల జూన్ 22 ప్రభాత వార్త

నేరేడుచర్ల మండలంలోని సోమవరం గ్రామంలో గ్రామ ఎమ్ ఆర్ పి ఎస్ యూత్ కమిటీని మండల ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు, అధ్యక్షులుగ పెద్ద పంగ సూర్య ఉపాధ్యక్షులుగ వాడపల్లి గౌతం ప్రధాన కార్యదర్శి నందిపాటి సిద్దు మాదిగ, ఉపాధ్యక్షులు పెద్దపంగా దిలీప్, అధికార ప్రతినిధి పాల్వాయి శోభన్ కార్యదర్శి దోరేపల్లి ప్రీతం పెద్దపంగ భార్గవ్, సహాయ కార్యదర్శులుగ పెదపంగా పృథ్వి, వాడపల్లి స్టాలిన్, కార్యవర్గ సభ్యులు. మచ్చ చరణ్ ఆకారపు సంతోష్ దూరపల్లి భరత్ పెద్ద పండుగ సుమంత్ పాల్వాయి మధు పాల్వాయిస్ సన్నీ పాల్వాయి కార్తీక్ పెద్దపంగా ప్రవీణ్ దూరపల్లి దేవా మీసాల చరణ్ వాడపల్లి అర్జున్ పెద్దపంగా భార్గవ్ దూరపల్లి అభిషేక్ శ్రవణ్ పల్లె రాజ్ పల్లె అబ్రహం పెదపంగా వంశీ బట్టు వసంత్ నందిపాటి తరుణ్ బట్టు వరుణ్ పెద్ద పంగ సుజన్ పెద్దపంగా దిలీప్ గజగంటి సాయి పెద్దపంగా అవినాష్ దోరేపల్లి చరణ్ దాసరి వేణుతదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ సభ్యత్వాల పంపిణి



హుజూర్ నగర్ టౌన్, జూన్ 22, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ నియోజకవర్గం లో జనసేన సభ్యత్వాల పంపిణి కార్యక్రమం లో భాగంగా పట్టణం లో నియోజక వర్గ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, షేక్ హసన్ మియా లు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ మేకల సతీష్ రెడ్డి ల ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వాల పంపిణి మొదలు పెట్టడం జరిగిందన్నారు మొదటి దశలో హుజూర్ నగర్ పట్టణం లోని 1, 2, 8, 9, 24, 26వ వార్డ్ లలో కార్యకర్త ల సమావేశం నిర్వహించి, సభ్య త్వాల పంపిణి చేశామన్నారు. పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు వచ్చే స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తామని, అలాగే మున్సి పాలిటీ లో జన సేన పార్టీ బలం గా ఉందని, మున్సిపల్ ఎన్నికల లో పోటీ కి కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉన్నాలని వారు తెలి పారు ఈ కార్యక్రమం లో వార్డ్ పట్టణ వార్డ్ ఇంచార్జ్ లు గుణ గంటి నాగ రాజు, బందారు మహేశ్, కొత్త పల్లి శ్రీను, తోట ఆకాష్,ధనుంజ య్, ధూళిపాల ఉదయ్, గుండా సతీష్, తమ్మి శెట్టి నరసింహారావు, అల్లావు ద్దిన్, నాగరాజు, పుష్పరాజ్, అదిత్య, కొట్టు రాజేష్, ములక లపల్లి నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నా రు.

## ఎస్సై ముత్తయ్యకి వీడ్కోలు సన్మానం

హుజూర్ నగర్ టౌన్, జూన్ 22, ప్రభాతవార్త :

పట్టణ ఎస్ఐ గా పనిచేసి నాగార్జున సాగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్తున్న ఎస్సై జి ముత్తయ్య ను ఆదివారం మండల ఐఎన్టీ యూసీ అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ఆధ్వర్యంలో సన్మానించి వీడ్కోలు పలికారు.ఎస్సైగా ముత్తయ్య పట్టణంలో శాంతి భద్రతల ను కాపాడటం, డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి తో పాటు, గంజాయి నిర్మూలన కు ఎంతో కృషి చేశారన్నారు. పాఠశాల కళాశాలలో సైబర్ క్రైమ్, ఈవ్ టీజిం గ్, ర్యాగింగ్, ట్రాఫిక్ నిబంధనల విష యం పై విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరచడం జరిగింద న్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారా నికి ప్రత్యే కంగా కృషి చేశారని అభినం దించారు.

# గంధమల్ల తొందరగా పూర్తి చేయాలి

రాజాపేట, జూన్ 22 ప్రభాతవార్త

గంధమల్ల రిజర్వాయర్ 5 టీఎంసీలుగా పెంచి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని, తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులకు నీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. రాజపేట మండలం సిపిఐ 13వ మహాసభ బేగంపేట పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాసుపత్రిని 50 పడకలకు పెంచాలని, గంధమల్ల రిజర్వాయర్ను 5 టీఎంసీలుగా పెంచి ఆలేరు నియోజకవర్గ రైతాంగానికి నీరు అందించాలని, తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులకు నీరు అందించాలని, ప్రభుత్వ భూములు అక్రమంగా వెంచర్లు చేస్తున్నారని కలెక్టర్ విచారణ చేయాలని,



చల్లూరులో 322 సర్వే నెంబర్ లో, బేగంపేట 216 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుంచి కాపాడాలని, మిగులు భూములు పేదలకు పంచాలని, చల్లూరు గ్రామ చెరువు కట్టను వెడల్పు చేసి బి.టి రోడ్డు ఏర్పాటు చేయాలని, రాజపేటలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రం నుండి అన్ని మండలాలకు బస్సులు నడపాలని, వితంతు, బీడీ కార్మికులకు పెన్షన్లు మంజూరి చేయాలని, ఆధార్ కార్డుతో గల చిన్నచిన్న తప్పులను సవరించుటకు మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేశం, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గోరేటి రాములు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబోయిన మహేందర్,, ఎడ్ల ప్రభాకర్, నంద మల్లేశం, ఆకుల బాల నరసయ్య పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా చిగుర్ల లింగం : సిపిఐ మండల కార్యదర్శిగా చిగుర్ల లింగం నాల్గవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన మహాసభలో సభ్యులు ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా మూల పోచయ్య, ఇంజ హేమలత, కార్యవర్గంలో ఎండి దస్తగిరి, జంగా అంజయ్య, మూల హరినాథ్, గొల్లూరి రాములు, బాహుపేట వెంకటయ్య, ఆకుల బాల నరసయ్య, ఒగ్గు కరుణాకర్ ఎన్నికయ్యారు.

## నాల్గవ అతిపెద్ద ఆర్థికశక్తిగా భారత్



బచ్చన్నపేట, జూన్ 22 ప్రభాతవార్త :

11సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో అన్నిరంగాల అభివృద్ధితో పాటు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అభివృద్ధి చెందిన భారతావని లక్ష్యంగా అడుగులు వేస్తుందని బీజేపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం బీజేపీ నాయకులు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతాంగ అభివృద్ధి పరిశ్రమల నిర్మాణం నిరుద్యోగ నిర్మూలన, దేశరక్షణ, ఆధునిక విద్యావిధానం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు రైల్వేలు, విమాన సదుపాయాలు అభివృద్ధితోపాటు వికసిత్తు భారతీయ లక్ష్యంగా 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అడుగుడు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జనరల్ సెక్రెటరీ మిన్నెలాపురం జలంధర్, ఉపాధ్యక్షులు రాపల్లి చక్రపాణి, దాసారం ప్రవీణ్, మండల మెండలపాటి రమేష్, సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నాగేష్, కక్కెళ్ళ గణేష్, చంద్రం రాంబాబు, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్‌పై అవగాహన



తరిగొప్పుల, జూన్ 22 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం స్థానిక ఎస్ఐ జి. శ్రీదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా యువత సరదాగా తీసుకునే మత్తు వ్యసనంగా మారుతుందని, తమ భవిష్యత్తును నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు వారికి అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదనంతరం డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడేందుకు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కనకరాజు, ప్రదీప్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కవితకు ఎమ్మార్పియస్, ఎమ్మెస్పి ఘన నివాళి

రాజాపేట, జూన్ 22 ప్రభాతవార్త



రాజాపేట మండలం రాజపేట పట్టణం లో ఇటీవల చెల్లెల్ని కోల్పోయిన ఎమ్మార్పియస్ మండల నాయకులు రాంగోళ్ళ శ్రీనివాస్ మాదిగ ని ఎమ్మార్పియస్, ఎంఎస్పీ బృందం స్వగృహం వద్ద పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన రాంగోళ్ళ శ్రీనివాస్ మాదిగ చెల్లెలు రాంగోళ్ళ కవిత దశ దిన సంతాపం సందర్భంగా కవిత చిత్రపటానికి ఎమ్మార్పియస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులుఎంఎస్పీ జిల్లా అధ్యక్షులునల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, గంపల యాదగిరి మాదిగ తదితరులు ఉన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహునికి లక్ష పుష్పార్చన

భువనగిరి, జూన్ 22 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం లక్ష పుష్పార్చన సేవలు చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామాన్ని విలపించారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారి హుండీ ఆదాయం రూ. 65, 60, 477 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు. ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న కారణంగా విఐపి దర్శనం గంట సమయము సర్వదర్శనం మూడు గంటల సమయం పట్టింది. శ్రీ స్వామి వారికి 3020మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

కళ్యాణ కట్ట 1,51,000 రూ. ప్రధాన బుకింగ్. 3,67,100 రూ. కైంకర్యములు 5,100 రూ. సుప్రభాతం. 28,200 రూ. బ్రేక్ దర్శనం. 6,72,600 రూ. వ్రతాలు 2,51, 200 రూ. వాహన పూజలు 29,400 రూ. వి ఐ పి దర్శనం 14,55,000 రూ., ప్రచారశాఖ 30,195రూ. పాతగుట్ట 79,110రూ. కొండపైకి వాహన ప్రవేశం 7,59, 000 రూ. యాదఋషి నిలయం 3,30,606 రూ. సువర్ణ పుష్పార్చన 1,20,316 రూ. శివాలయం 9000రూ శాశ్వత పూజలు 17, 500రూ పుష్కరిణి1,700రూ. ప్రసాదవి క్రయం 22,04,620రూ లాకర్స్ 340రూ అన్న దానం 43,490 రూ ఇతంములు. 5000 రూపాయలు వచ్చి నట్లు వివరించారు.

## యాదగిరి గుట్ట వార్త



## రెండోసారి పాల సొసైటీ చైర్మన్ గా సందిల భాస్కర్ గౌడ్

రాజాపేట, జూన్ 22 ప్రభాతవార్త



రాజపేట పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం అధ్యక్షులుగా సంధిల భాస్కర్ గౌడ్ ఆదివారం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజపేట పాల సొసైటీ లో ఆదివారం ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి సమక్షంలో పాలకవర్గ నూతన డైరెక్టర్లకు ఎన్నికల నిర్వహించారు. నూతన డైరెక్టర్లుగా రేగు అనిల్, బిళ్ళకుదురు కృష్ణ, మంచాల స్వరూపలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ డైరెక్టర్లు మేక మల్లేశం, సిగుళ్ల సిద్ధులు, మేక రమేష్, కోయ యాదగిరి, అమ్మపురం పద్మ, చల్మలపల్లి నాగరాజు, మాజీ చైర్మన్లు లు దాచేపల్లి రాజు, సట్టు తిరుమలేష్, గాండ్ల నర్సింగరావు, కాకల ఉపేందర్, చలమల్లపల్లి లక్ష్మణ్, దోమల బాల పోషయ్య, పాలకవర్గ రైతులు పూసరాజు, దార్ల కనకరాజు పాల్గొన్నారు. చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్ ను అభినందించి సత్కరించారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట, జూన్ 22 ప్రభాతవార్త

త్తరగతి గదిలో తలరాతలు మార్చి విశ్వానికి విజ్ఞానమనించేది గురువులేనన్నది అక్షరసత్యమని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు టి. సాంబయ్య అన్నారు. నమిల ప్రాథమిక పాఠశాలలో 1980 87 బ్యాచ్ 1 నుంచి 7 తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చదువుకున్న పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. రాజు, పేద, భేదం చూపనిది ఉపాధ్యాయులే నని అన్నారు. గురువుల త్యాగం మరువలేనిద ని మూల్యమైనదని ఎంత ఎంత చెప్పినా తరగని గని అన్నారు. పిల్లలు అంచలంచలుగా ఎదుగుతుంటే చదువు నేర్పిన గురువులు హృదయం మురిసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీ.సాంబయ్య, ధర్మ గోవర్ధన్ రెడ్డి, నమిల భరత్ కుమార్, అంజయ్య శ్రీహరి చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో పూలమాలలతో సన్మానించి సన్మానించినారు గురువుల సందేశంతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వెల్లి విరిసింది. ప్రాథమిక పాఠశాల నమిలకు పది బెంచీలను 30 వేల రూపాయలు విలువైన వాటిని బహుకరించారు.

## తొలి బోనాన్ని విజయవంతం చేయాలి

రాజాపేట:, జూన్ 22 ప్రభాతవా ర్త



ట్యాంక్ బండ్ వద్దగల కనకాల కట్ట మైసమ్మ కు కుమ్మర్ల తొలి బోనం జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుమర్ల సంఘం జిల్లా కన్వీనర్ దర్పల్లె ప్రవీణ్ కుమార్ కోరారు. ఆదివారం కుమ్మర్ల తో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 26న తొలి బోనం సమర్పించారని ప్రభుత్వం కోరినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుమ్మర్లు అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఒరుగంటి గోపాల్, జిల్లా యువజన నాయకులు జీవిలికపల్లి వెంకటేష్, గుమిడెల్లి రమేష్ పాల్గొన్నారు. మండల అడహాక్ కమిటీ

కన్వీనర్ గా బోనాల వెంకటేశం, కోకన్వీనర్ గా కట్కూరి వెంకటేశం, సభ్యులుగా చలమల్లపల్లి లక్ష్మణ్, నాగపూరి పుల్లయ్య, తవిటి కృష్ణమూర్తి, తరిగోప్పుల రమేష్, ఇంద్రపాల ఆంజనేయులు ఎన్నికయ్యారు.

# విద్యార్థులు డ్రగ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలి

.తిరుమలగిరి జూన్ 22 ప్రభాతవార్త.

మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా ఆదివారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి లో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థులకు తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారు అన్నారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన



ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నికోలస్ ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జి యం పి ఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

మద్దిరాల/జూన్ 22:ప్రభాత వార్త:

ఈ నెల 26 న గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం (జి యం పి ఎస్) ఆధ్వర్యంలో సూర్యాపేట పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం వద్ద జరుగు 3వ జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని జి యం పి ఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గుండాల లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవులకు గొర్రెల స్కీం పెట్టి 14వేల కోట్లు దుర్వినియోగం చేయడం తప్ప ఏ ఒక్క యాదవునికి లబ్ది చేకూరలేదు అన్నారు. రాష్ట్ర జనాభాలో60!! ఉన్న యాదవులకు క్యాబినెట్ లో మంత్రి పదవి దక్కక పోవడం శోచనీయం అన్నారు. యాదవ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ వచ్చి మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహా సభలకు జిల్లా వ్యాప్తంగా23 మండలాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు అన్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘాన్ని విభజన చేసి సూర్యాపేట జిల్లా కు ప్రత్యేక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ



పోస్టులు యాదవులతోనే భర్తీ చేయాలని అన్నారు. గొర్రెల యూనిట్ల బదులు నగదు బదిలీ చేసి , గొర్రెల కాపరులకు ఐదు లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కాల అవిలమల్లు యాదవ్, వల్లపు రమేష్ యాదవ్ ,భూతం సాగర్ యాదవ్, భూతం వీరన్న యాదవ్, .మట్టిపెల్లి లింగయ్య యాదవ్ ,దగ్గుల లింగయ్య యాదవ్, భూతం రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కార్మికులకు ఎంతో ధీమా

తుంగతుర్తి . జూన్ 22.ప్రభాత వార్త:

నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఆర్థికంగా తోడ్పడుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికురాలు కుటుంబ సభ్యులకు లేబర్ ఇన్సూరెన్స్ హామీ పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కార్మిక భీమ భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ఆ కార్యక్రమం ద్వారా నిరుపేదలైనటువంటి కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను వారి ఆర్థిక సహాయంతో అందజేశారని అన్నారు .అందులో భాగంగానే నాడు కిషోర్ కుమార్ అందించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తోనే నేడు బండ రామాలయం చెందిన కార్మికురాలు ధనమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయుట లబ్ధి అందుతుందని అన్నారు త్వరలో ఒక లక్ష 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్చార్జి గౌడ్ చర్ల సత్యనారాయణ టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పలయ్య ఎల్లయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఉన్నతికి కర్నాటి కిషన్ సేవలు మరువలేనివి

సూర్యాపేట టౌన్, జూన్ 22, ప్రభాతవార్త:



ఆర్యవైశ్యుల ఉన్నతికి కర్నాటి కిషన్ సేవలు మరువలేనివి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీ     కాంత్ తెలిపారు. ఆదివారం బిజెపి సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్ 75వ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాపిక ను అందజేసి శాలువాతో సన్మానించి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, బిజెపి సీనియర్ నాయకులుగా ఎన్నో సేవలందించారని కొనియాడారు. 75 ఏళ్ల వయసులోని నవ యువకుడిగా సమాజానికి, ఆర్యవైశ్య సంఘానికి ఆయన చేస్తున్న సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, శ్రీ సంతోషిమాత దేవాలయం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి చల్లా లక్ష్మీ     ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తుంగతుర్తి . జూన్ 22. ప్రభాతవా

బాల్య స్నేహితులు 50 సంవత్సరాల అనంతరం కుటుంబ సభ్యులు కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూరుతీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా .ఆదివారం అన్నారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 1974!!1975 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ,ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పట్టుదల ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు






# మత్తుపదార్థం ప్రమాదకరం దీనిని ఉపయోగించడం వల్ల శరీర శక్తి నశిస్తుంది

సూర్యాపేట జూన్ 22 ప్రభాతవార్త

: మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఆరెగూడెం గ్రామంలో సూర్యాపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ,స్థానిక ఎస్సై బాలు నాయక్ లు డ్రగ్స్ నిర్మూలన పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి ప్రమాదకరమైన మత్తుపదార్థమని దీనిని ఉపయోగించడం వల్ల శరీర శక్తి నశిస్తుందని అన్నారు. దీనిని ఉపయోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యమైతుంది అన్నారు. ఇలాంటి మాదకద్రవ్యాలను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని గ్రామంలోకి ఇలాంటి వాటిని రానివ్వకుండా గ్రామస్తులు సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత ఆదర్శంగా ఉండాలని మంచి భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. పెద్దలు పిల్లల నడవడిక ను గమనించాలని తెలిపినారు. ఆయనతో పాటుగా సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ అండ్ చెక్ అందజేత

ేతుంగతుర్తి . జూన్ 22. ప్రభాతవార్త

గానుగ బండ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి చికిత్స పొందు మృతి చెందిన పంజాల సోమయ్య కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 28 వేల రూపాయల చెక్కును అందజేశారు .అలాగే 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి సెల్ మండల అధ్యక్షుడు రుద్ర రామచంద్రు ,గ్రామ శాఖ అధ్యక్షుడు బోర జలంధర్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బ గాని వేణు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి ముత్తయ్య ,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 24,25,26 తేదీలలో ఆదివాసీ,గిరిజనులకు శిక్షణ తరగతులు

సూర్యాపేట జూన్ 22 ప్రభాతవార్త:

ఆదివాసీలు,గిరిజనులను అన్ని రంగాల్లో చైతన్య పరచడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ ఆదివాసీ, గిరిజన నాయకులకు మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యానాయక్,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఐదుగురు చొప్పున ఎంపిక చేసిన ఆదివాసీ, గిరిజనుల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణ తరగతుల కార్యక్రమం ఈ నెల 24,25,26వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి వసతి గృహం(రెడ్డి హాస్టల్) లో నిర్వహిస్తామని తెలిపారు. ఏర్పాట్లను ఆదివారం వారు పరిశీలించారు.అనంతరం.దేశ వ్యాప్తంగా గిరిజనులు, ఆదివాసీల చైతన్యం కోసం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వ హించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.ఏఐసీసీ జాతీయ నేత రాహుల్‌గాంధీ పిలుపు మేరకు దేశంలో గిరిజన,ఆదివాసీల అభివృద్ధికి వారం రోజుల పాటు ట్రైనర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.శిక్షణ తరగతుల ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్యా కోటియా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్,పట్టణ అధ్యక్షులు, చింతమల్ల రమేష్, లింగం నాయక్, రాజు నాయక్, శ్రీనివాస్, శివనాయక్, కిట్టు నాయక్, సిరివెళ్ల శబరి,తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,బొడ్డు సాయి, ఆలేటి మాణిక్యం,మహేష్, దివ్య పాల్గొన్నారు.



# ముఖం చాటేసిన ఋతుపవనాలు

**15 రోజులుగా కానరాని వానలు**

**ఆందోళనలో ములుగు రైతులు**

**పంటలను కాపాడుకునేందుకు**

**రైతుల అవస్థలు**

**వ్యవసాయ అధికారుల**

**సూచనలను పెడచెవిన**

**పెట్టిన రైతాంగం**

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు కురవడం లేదు. ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, వర్షాలు కురవడంలో ఆలస్యం అవుతుంది. వానకాలం సీజన్ ప్రారంభంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు రైతులు తొందరపడి విత్తనాలను విత్తుకున్నారు.



దుక్కులు పొతం చేసుకుని ఖరీఫ్ కు సన్నద్ధమైన రైతులు ముందుగానే పత్తి, మొక్కజొన్న విత్తనాలను నాటారు. గత 15 రోజులుగా వర్షాలు కురకపోవడంతో ములుగు జిల్లాలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ముందస్తుగా విత్తనాలు విత్తవద్దని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ రైతులు వాటిని పెడ చెవిన పెట్టడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలుస్తుంది. మొదట్లో కురిసిన వర్షాలకు దుక్కులు పొతం చేసుకుని పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేసిన రైతులకు మొలకెత్తిన మొక్కలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురవకపోవడంతో ఎండలకు మొక్కలు ఎండిపోతున్నాయి. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తకపోవడం మొలకెత్తినవి సైతం నీరు లేక ఎండిపోతుండడంతో వాటిని కాపాడుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. కొన్నిచోట్ల విత్తిన పత్తి విత్తనాలు మొక్కజొన్న విత్తనాలు కొన్ని మొలకెత్తగా పోవడంతో తిరిగి విత్తనాలు మరోసారి వేస్తున్నారు. ప్రస్తుతం రైతులు మొలకెత్తిన విత్తనాల స్థానంలో తిరిగి విత్తనాలు విత్తుతున్నారు. వరుణుడు కరుణిస్తే తప్ప పంటలు దక్కే పరిస్థితి లేకపోవడంతో రైతులు వర్షాలు పడాలంటూ వనభోజనాలకు తరలి వెళ్తున్నారు. వర్షాలు కురవాలంటూ తమ పంటలను కాపాడాలని కోటొక్క దేవుళ్లను వేడుకుంటున్నారు.

# ప్రమాదాలకు కేంద్రంగా మారిన అబ్బాపురం క్రాస్ రోడ్

## రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*



ములుగు మండలం జాకారం నుండి అబ్బపురం పోయే జాతీయ రహదారి క్రాస్ రోడ్ వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 163 జాతీయ రహదారి నుండి వయా అబ్బాపురం నిజాంపల్లి, గోరికొత్తపల్లి, జగ్గయ్యపేట ద్వారా రేగొండ కు వెళ్లే ప్రధాన రహదారి ఉంటుంది. నిత్యం ఈ ప్రాంతం నుండి ములుగు, ఏటూర్ నాగారం, వెంకటాపూర్, గోవిందరావుపేట, మల్లంపల్లి తదితర గ్రామాలకు ప్రజలు వివిధ పనుల మీద వెళుతుంటారు. అయితే వివిధ రకాల వాహనాలపై వెళ్లే వారు జాతీయ రహదారిపైకి చేరుకోవడంతో ఆ రహదారిపై నుండి వేగంగా వచ్చే వాహనాలు నియంత్రణ కొరవడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. జాతీయ రహదారి జాకారం క్రాస్ వద్ద వేగాన్ని అదుపు చేసే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాజేష్ తల్లి లక్ష్మి కి ఘన నివాళి

## సంతాప సభలో సిపిఎం

## రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ తల్లి లక్ష్మి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి సాంబశివ అన్నారు. ఆదివారం గొంది లక్ష్మి సంతాప సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది .ఈ సభకు ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి సాంబశివలు హాజరై మాట్లాడుతూ, సమాజ మార్పు కోసం రాజేష్ లాంటి ఒక యువకిశోరాన్ని కమ్యూనిస్టు పార్టీకి అందించిన గొప్ప మాతృమూర్తి గొంది లక్ష్మి అని అన్నారు. ఆమె మరణం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. రాజేష్ చిన్న వయసులోనే తల్లి ప్రోత్సాహంతో విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొని అంచలంచెలుగా ఎదిగాడని అన్నారు. ఎలాంటి దురలవాట్లు లేకుండా ఉక్కు క్రమశిక్షణ నీతి నిజాయితీ చిన్నతనం నుండి అలవర్చుకున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఎంతో మంది యువకులు ఉంటారని కానీ ఇలాంటి యువకిశోరాన్ని అందించిన తల్లి లక్ష్మి మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో యువత రాజేష్ అడుగుజాడల్లో కొనసాగాలని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి ముడి సాయి బబా, మాజీ సర్పంచ్లు పాయం నారాయణ, జిమ్మ వరలక్ష్మి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి,పొదిల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, మండల కమిటీ నాయకులు అంబాల మురళి, క్యాతం సూర్యనారాయణ, గుండు రామస్వామి,గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, సప్పిడి ఆదిరెడ్డి శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ,రాజేశ్వరి, సువర్ణ, సులోచన, పల్లపు రాజు, మన్సోజు బ్రహ్మాచారి, చిన్నపల్లి అశోక్, పాయం శారద, యానాల ధర్మారెడ్డి, మచ్చ సువర్ణ, గరుగు అయిలయ్య, తదితరులు



# గొత్తికోయ కుటుంబాలకు వస్త్రాల పంపిణీ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చల్లా రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నందిపాడు గొత్తికోయ కుటుంబాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై చల్లా రాజు కుటుంబసమేతంగా వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గొత్తికోయ కుటుంబాల పిల్లలతో మమేకమయ్యారు. పిల్లలతో కలిసి కాసేపు ముచ్చటించారు. వారితో ఆత్మీయతతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను బహుకరించారు.

# చినుకమ్మా..నేల రావమ్మా..

## వర్షాల కోసం కప్పతల్లి ఆడిన పిల్లలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



జూన్ మూడవ వారంలో కూడా వర్షాలు కురవడం లేదు. వర్షాల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. తొలకరి పలకరించినా.. తరువాత వర్షాలు ముఖం చాటేశాయి. దుక్కులు దున్నీ సిద్ధంగా ఉన్నారు రైతులు.. కానీ వర్షం చుక్క లేదు. దీంతో వర్షాల కోసం మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామంలోని పెద్దలు, పిల్లలు అందరూ కలిసి ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. గ్రామంలోని పిల్లలంతా కలిసి రోకలికి కప్పను కట్టి, పిల్లలు నడుముకు, కాలికి గజ్జెలు కట్టుకొని, కప్పను కట్టిన రోకలిని భుజాన మోసుకుంటూ నృత్యాలు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లికి స్నానం చేయించారు. చిన్నారులు కప్పతల్లితో ఇంటి ముందుకు రాగానే మహిళలు రోకలి కట్టిన కప్పపై నీళ్ల పోసి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వానలు బాగా కురువాలని, పాడిపంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు, పెద్దలు కలిసి అన్నవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటిస్తూ కప్పతల్లి ఆట ఆడినట్లు గ్రామస్తులు తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



తెలంగాణ కోసం తెలంగాణ రావాలని ఎన్నో పోరాటాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం వారిని గుర్తించి వారికి ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని,తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ రెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారెడ్డి మాట్లాడుతూ, 2014 ముందు తెలంగాణ కోసం గోవిందరావుపేట మండలం వ్యాప్తంగా ఎంతో మంది కార్యకర్తలు తెలంగాణ కోసం ఉద్యమించారని, ఎంతోమంది ఉద్యమకారుల రక్తం ఏరులై పారితేనే తెలంగాణ వచ్చిందని అలాంటి ఉద్యమకారులను అలాంటి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించడం లేదని, ఎలక్షన్ల ముందు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగు న్యాయం చేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ఇప్పటివరకు ఉద్యమకారులను పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న హామీలు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు, గుర్తింపు కార్డు, బస్సు పాస్, హెల్త్ కార్డులు వీటిని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి అమలు చేయాలని ఇస్తానన్న హామీలను వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్,తుక్కాని సుగుణ, యాస పూలమ్మ,నిమ్మల సుహాసిని, తుక్కాని సుజాత, మల్లమ్మ, గీత, సుజాత, సరోజన,సరిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తులో జీవితం మసి అవుతుంది

తుంగతుర్తి. జూన్ 22.(ప్రభాతవార్త):

డ్రగ్స్ మత్తుతో జీవితం మసి అవుతుందని ఎస్సై రుద్ర క్రాంతి కుమార్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ డ్రగ్స్ మానేస్తే జీవితం ఖుషి అవుతుందని అన్నారు. మదకద్రవ్యాల నివారణకై ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలని వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా దోహదపడాలని అన్నారు. ఈ డ్రగ్స్ అనే మహమ్మారి వల్ల మన పిల్లలు మన బావి భారత పౌరులు ప్రమాదంలో పడుతున్నారని అన్నారు. డ్రగ్స్ వద్దు రవాణా జరగకుండా ఎక్కడికి అక్కడికి నివారించాలని కోరారు. దీనికోసం జిల్లా ఎస్పీ నరసింహ గారి ఆధ్వర్యంలో



పటిష్టంగా పనిచేస్తున్నామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలని చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు.

## డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దుడ్రగ్స్ నిర్మూలనకు వినూత్న ప్రచారం

సూర్యాపేట టౌన్, జూన్ 22, ప్రభాతవార్త:



డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దని మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఎస్వీ కళాశాల గ్రౌండ్ లో ఉదయం వేళ వచ్చే పాదాచారులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగమునకు వ్యతిరేకంగా ఆదివారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు పదార్థాల నిర్మూలనకు తన వంతు క జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో ప్రత్యేక ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని మోడ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైకు పట్టుకుని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా

బొమ్మలరామారం జూన్ 22 ప్రభాతవార్త :



స్థానిక ఎలక్షన్ల కోసమే రైతు భరోసా వేశాడని యాదాద్రి భువనగిరి జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మునిరాబాద్ గ్రామంలో వికసిత్ భారత్ మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల ప్రస్థానం లో భాగంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫకీర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఖాతాల్ లో రైతు భరోసా నగదు జమ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సారి కళ్ళు పెద్దవి చేసుకుని చూడాలని అన్నారు. రాష్ట్రం లో ఏ ఒక్క రైతుకు కూడా రైతు భరోసా నగదు పూర్తిగా జమ కాలేదని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ భరోసా నాటకం రాష్ట్ర ప్రభుత్వం లేవనెతింది దుయ్యబట్టారు ,రైతు రుణ మాఫీ వంటి ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటీ అమలు పరచకుండా మాయమాటలు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతుందని స్థానిక ఎన్నికలు సమీపిస్తుంటే మాత్రమే హామీలు గుర్తొస్తాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథి గా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గొప్పతనాన్ని గుర్తు చేశారుభారతదేశాన్ని అంతర్జాతీయ ఉత్పాదక శక్తి కేంద్రంగా మార్చేందుకు ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు,స్వాతంత్రం సిద్దించి 70 సంవత్సరాల సుదీర్ఘ కాలం గడచిన తరువాత కూడా విద్యుత్తు సరఫరా లేని 18,000 గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారన్నారు,35 కోట్ల మందికి పైగా జన్ ధన్ ఖాతాలు అందుకున్నారని,2014, 2024 మధ్య కాలంలో 4.2 కోట్లకు పైగా ఇళ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించారని తెలిపారు,స్వచ్ఛ భారత్ కారణంగా.. నేడు, పారిశుద్ధ్య కవరేజ్ 2014లో 38 శాతం నుంచి 2019లో 100 శాతానికి పెంచడంతో పాటు,దేశాన్ని అంతర్జాతీయ ఉత్పాదక శక్తి కేంద్రంగా మార్చేందుకు ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన చర్యలకు గుర్తింపుగా ఐక్యరాజ్యసమితి ప్రధానమంత్రి మోదీని ఛాంపియన్ ఆఫ్ ద ఎర్త్ అవార్డుతో గౌరవించింది.యావత్తు ప్రపంచం సంవత్సరంలో ఒక రోజును అంతర్జాతీయ యోగ దినంగా పాటించాలన్న మోదీ పిలుపునకు ఐక్య రాజ్య సమితిలో అద్భుత స్పందన వచ్చిన సంగతి తెలిసిందేనన్నారు,ప్రతి సంవత్సరంలో జూన్ 21వ తేదీని ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ యోగ దినంగా పాటించాలన్న తీర్మానాన్ని177 సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఆమోదించాయి తెలిపారు.2019 తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అనే ద్రవ్య ప్రోత్సాహకాన్ని ప్రకటించారు.50 కోట్ల మంది భారతీయులకు వర్తించే ఈ ఆయుష్మాన్ భారత్ పేదలకు,



మధ్యతరగతి ప్రజలకు భరించగల స్థాయిలో నాణ్యమైన వైద్యసేవలను సమకూర్చుతుందని తెలిపారు పాకిస్తాన్ మనపై దాడి చేస్తే ఉగ్రవాదులను ఉష గొలిపితే సర్జికల్ స్ట్రైక్ ద్వారా గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. మొన్న జరిగిన యుద్ధంలో మనం తీవ్రంగా నష్టపోకుండా పాకిస్తాన్ కు చుక్కలు చూపించారని పొగడ్తల వర్షం కురిపించారు భారతదేశ చరిత్రలో భారతదేశాన్ని గౌరవం తెచ్చిన ఏకైక వ్యక్తి మోదీ అని ప్రపంచమే గుర్తిస్తుందని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వినోద్ నాయక్. కౌన్సిల్ మెంబర్ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి. మండల జనరల్ సెక్రెటరీ బాలరాజ్ గౌడ్. జనరల్ సెక్రెటరీ భాస్కర్ ముదిరాజ్ కిసాన్ ముర్చా మండల అధ్యక్షులు నరసింహారెడ్డి గారు. మాజీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఓ బి సి మోర్చా జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్. సీనియర్ నాయకులు రామ గౌడ్. గోపాల్ గౌడ్ డాక్టర్ పాండు. యువమోర్చా నాయకులు ప్రవీణ్ రెడ్డి,సాయి కుమార్, దేవి సింగ్. మరియు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హాలియా, ప్రభాత వార్త, జూన్ 22:



హాలియాలోని వివేకానంద విద్యాలయంకు చెందిన 200809 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమ్మరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివేకానంద విద్యాలయం యాజమాన్యం గుర్రం ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, పాఠశాల ఉపాధ్యాయులు సయ్యద్, సోమయ్య, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ లో జరుగుతున్న అఖిల భారత 18వ మహాసభలకు
## ఎంపికైన నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకరం

నల్గొండ . ప్రభాత వార్త. జూన్ 22

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27 నుంచి 30 వరకు కేరళ రాష్ట్రం కొచ్చి కోడ్ జరుగుతున్న శీనీ అఖిల భారత 18వ మహాసభలకు ప్రతినిధిగా ఖమ్మంపాటి శంకర్ ఎంపిక కావడం జరిగిందని అన్నారు. పోరాటాల ఖిల్లా నల్లగొండ జిల్లా నుంచి ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలకు ఐదుగురు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. దేశంలో విద్యారంగంలో మొదటి స్థానంలో ఉన్న కేరళ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ అఖిలభారత 18 మహాసభలకు ఒక ప్రత్యేక నేపథ్యం ఉంది.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై మరియు నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలను రూపొందించడం కోసం భవిష్యత్తు కార్యచరణ రచించడం కోసం ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చరిత్ర విద్యా వ్యతిరేక విధానాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపైన ఈ మహాసభల్లో అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయకుండా ప్రైవేటు యూనివర్సిటీలకు రెడ్ కార్పొరేషన్ వేసి స్వాగతం పలుకుతుందని అన్నారు. విద్యారంగంలోకి మత విశ్వాసాలను జపిస్తూ విద్యారంగానే మతోన్మాదకరం కాషాయికరణం చేయడం కోసం కంకర కట్టు కున్నారు . నరేంద్ర మోడీ హయాంలో ప్రభుత్వ విద్యారంగా సంస్థలు ప్రభుత్వ సెక్టార్స్ పూర్తిగా ప్రైవేట్ పరం



చేసి విద్యను అంగట్లో సరుకుగా మార్చి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులపై నీళ్ల జల్లుతున్నా రూ భవిష్యత్తులో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులకు కదిలించి బలమైన విద్యార్థి సమరశీల పోరాటాలు నిర్వహించడం కోసం కేరళ రాష్ట్రంలో జరుగుతున్న 18 మహాసభలు వేదిక కాబోతున్నాయని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు సంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభలకు నల్గొండ జిల్లా నుంచి ఆకారపు నరేష్, కుంచం కావ్య ,స్పందన, కుర్ర సైదా నాయక్ హాజరవుతున్నారని అన్నారు. యొక్క అఖిల భారత మహాసభలోకి వెళ్తున్న విద్యార్థి ప్రతినిధులకు విద్యావంతులు మేధావులు హార్దికంగా ఆర్థికంగా సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# మన నీళ్లు మనం వాడుకోవడానికి చంద్రబాబు అనుమతి అవసరమా

**.కెసిఆర్ ఉండగా తెలంగాణ ప్రజలకు నష్టం కలగనివ్వడు.**

**. మాజీమంత్రి,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..**

*.సూర్యాపేట జూన్ 22 ప్రభాతవార్త:*



బనకచర్ల ప్రాజెక్టుకు వత్తాసు పలికిన రేవంత్ రెడ్డి, బండి సంజయ్ వ్యాఖ్యలపై జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించిన మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రూపంలో మరోసారి తెలంగాణ జలదోపిడికి గురైంది.గతంలో రాజశేఖర్ రెడ్డి కృష్ణాని దోచుకపోతే..నేడు చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు. కాంగ్రెస్, తెలుగుదేశం రెండూ తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీలే అన్ని ఆరెండిటి కలయికలో పుట్టిన హైబ్రిడ్ కలుపు మొక్క రేవంత్ రెడ్డి.అటువంటి వ్యక్తి మనకు ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టకరం,ఉన్న తెలంగాణను ఉడగొట్టి ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీ, ఆనాడు వందలాది మందిని బలిగోన్నది కూడా కాంగ్రెస్ పార్టీనే,కెసిఆర్ సారధ్యంలో కాంగ్రెస్ ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే క్రమంలో అనాడు అడ్డుపడ్డది చంద్రబాబు,తెలంగాణలో వలసలు, కరువు కాటకాలు, ఆకలి చావులకు కారణమైంది టిడిపి, కాంగ్రెస్ పార్టీలే. అన్నీ ఎదోవ చేశారు,తెలంగాణ ప్రజలు మళ్లీ కరవు కోరలో పడేలా రేవంత్ పాలన. నదులు ఎక్కడ ఉన్నాయో తెలియని రేవంత్.. ఇక్కడ దేనినైనా అమ్మడానికి వెనకాడట్లేదు,తన స్వార్థం కోసం ఎంతటి దుర్మార్గానికైనా దిగజారుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి,కృష్ణ ఎప్పుడో కృష్ణార్పణం.. ఆంధ్రార్పణం అయింది..350 టీఎంసీల ప్రాజెక్టును కట్టి రాజశేఖర్ రెడ్డి దుర్మార్గంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతుంటే ఆనాటి కాంగ్రెస్, టిడిపి నాయకులు నోరు మెదపలేదు,మన నీళ్లు మనం వాడుకోవడానికి చంద్రబాబు అనుమతి అవసరమా,రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం కోసం తెలంగాణ మొత్తం దోచుకుపోయినా స్పందించడా..కెసిఆర్ మరో ఉద్యమం చేస్తే తప్ప తెలంగాణ జలదోపిడిని ఆపలేం.ఏడాదిన్నర పాలనలో ఒక్కరోజు కేసీఆర్ పెట్టిన సభతోనే కాంగ్రెస్లో వణుకు మొదలైంది..తెలంగాణ హక్కుల్ని ఆంధ్రకు అమ్ముతుంటే కెసిఆర్ చూస్తూ కూర్చుంటాడా.హక్కుల సాధనలో తెలంగాణ ప్రజల తిరుగుబాటును చరిత్ర ఏనాడో చూసింది. గొప్ప గొప్ప నియంతలే మట్టి గడిచిపోయింద్రు..రేవంత్ భాసుల మెడలు వంచే కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు ..మోడీ, చంద్రబాబు, రేవంత్ ల కుట్రలను తిప్పి కొట్టి తెలంగాణ హక్కులను కాపాడటంలో బిఆర్ఎస్ ముందుంటది.ప్రజలందరినీ ఐక్యం చేసి రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తలపించేలా మరో ఉద్యమం తప్పదు.కృష్ణ, గోదావరి నదుల్లో మనకున్న వాటాను కెసిఆర్ తప్పకుండా కాపాడుతాడు,అభివృద్ధిలో అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోతే తప్ప పాలించడం మీ వల్లకాదు.. ప్రాం తీయేతరుడు ద్రోహం చేస్తే ప్రాంతం అవతలికి ప్రారద్రోలదాం.. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఇక్కడనే పాతిపెడదామన్న కాళోజి మాటలను తెలంగాణ నిజం చేస్తుంది.తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడ్డానికి బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ఉన్నారు.రేవంత్ నాటకాన్ని.. చంద్రబాబు ద్రోహాన్ని బయటపెట్టి తెలంగాణ హక్కుల్ని కాపాడుకుంటాం బండి, రేవంత్ రెడ్డి వీళ్లంతా తెలంగాణ ద్రోహులే.వీళ్లలో ఏ ఒక్కడికి తెలంగాణ ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల సోయి లేదు,ఈ దేశంలో జాతీయ పార్టీలు ఎప్పుడూ తెలంగాణకు న్యాయం చేయలేదు, ఆ తర్వాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇంకా పెద్ద ద్రోహం చేసింది,తెలంగాణ హక్కుల్ని, అస్తిత్వాన్ని కాపాడింది కేవలం బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మాత్రమే.బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే మనకిచ్చిన రిటర్న్ గిఫ్టు బనకచర్ల రూపంలో చంద్రబాబుకు గోదారి నీళ్లను దోచిపెట్టడం.బిజెపి, కాంగ్రెస్ వాళ్ళకు పదవుల సోయి తప్ప తెలంగాణ ప్రజల పట్ల సోయున్న వాళ్ళెవరూ లేరు. కెసిఆర్ ని జైల్లో పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకల్ని మించి మరోకరు పోటీ పడుతున్నారు..ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ని జైల్లో పెట్టడం ఎవరి తరం కాదు.11 ఏళ్ల నుంచి ఈడీ, ఐటీ, ఏసీబీ, సిఐడిలు కేసీఆర్ పై డేగ కళ్ళు వేసుకొని చూసినయి.అందరి కుట్రలను తిప్పికొట్టి తెలంగాణను దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ది.ఎప్పటికైనా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారిపైనా మూడున్నర వేలకు పైగా కేసులు పెట్టింద్రు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**సి ఐ రామకృష్ణా రెడ్డి**

*మోతె జూన్ 22 ప్రభాత వార్త.*



.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారండ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలలో భాగంగా మండలంలోని మామిల్లగూడెం గ్రామం లో అవగాహన కల్పించి మాట్లాడారు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాలలో యువతను గంజాయి ,డ్రగ్స్ బారి నుండి కావాల్సింది కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మనగ్రామాన్ని గంజాయి రహిత, డ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని గ్రామ ప్రజలకు కోరారు. దీని బారిన పడి యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోనవుతున్న పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని సక్రమ మార్గంలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 50వ వార్షికోత్సవ లోగో అవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జూన్ 22 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని గణేష్ మార్కెట్ విఘ్నేశ్వర దేవాలయ 50వ నవరాత్రి వార్షికోత్సవ వేడుకలలోగోను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్, మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్అర్ మాట్లాడుతూ 1976లో ప్రారంభించిన గణేష్ నవరాత్రివేడుకలను 50 ఏండ్లుగా నిరాటకంగా కొనసాగిస్తున్న ఉత్సవ కమిటి సభ్యులకు అభినందనలు తెలిపారు.అగస్టు 27 నుండి సెప్టెంబర్ 5వరకు జరిగే 50వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం కావాలని అకాంక్షించినఎమ్మెల్యే తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. దాతలు భక్తుల సహకారంతో ప్రతి ఏడాది వినూత్నమైనభారి సెట్టింగ్‌ల నడుమ పట్టణంలోనే ఎతైన గణేష్ ప్రతిమను ప్రతిష్టిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షులుపొలిశెట్టి యాదగిరి తెలిపారు. 50వ వార్షికోత్సవాల విజయవంతానికి భక్తులు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం





*భువనగిరి రూరల్ జూన్ 22 ప్రభాతవార్త*

:కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆదివారం వేకువ జామున సుప్రభాత సేవతో ప్రారంభించి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అనంతరం జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.సాయంత్రం ఆదిమధ్యాంతరహితుడైన స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించగా స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

# రాజ్యాంగ ఫలాలు అందకపోవడంతోనే ఉద్యమాలు

**ఎమ్మార్పీఎస్ నేత లింగస్వామి**

*చౌటుప్పల్, జూన్ 22 ప్రభాతవార్త*

రాజ్యాంగంలో పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపధికన అందకపోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యారని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. ఎస్.లింగోటం గ్రామ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగ ఉద్యమాలతోనే మాదిగలు తమ పేరు చివర మాదిగ అని గౌరవంగా పెట్టుకున్నారని, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మాదగ అన్న పదమే ఆయుగంగా ముందుకు సాగిందన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత లభించిందన్నారు. అణగారిన వర్గాలకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందన్నారు. ఇదే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ మరిన్ని ఉద్యమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చేగూరి శివకుమార్, ఉపాధ్యక్షునిగా తూర్పింటి నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా తూర్పింటి గణేష్, కార్యదర్శిగా పులిగిల్ల అనిల్, కోశాధికారిగా పిట్టల ఈశ్వర్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర గౌతమ్, టి.యాదయ్య, రాములు, భిక్షపతి, మల్లేశం, శ్రీను, భిక్షమయ్య, లింగస్వామి, భిక్షపతి, ఇస్తారి, కిష్టయ్య, చేగూరి నరసింహా, బండల నరసింహా, విజయ్ తదితరులున్నారు. ముందుంటుందన్నారు.

